www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

ఆదివారం 27- 4 - 2025 సంపుటి : 21 సంచిక : 220 పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

సీతారామ ప్రాజెక్టుకు

## కేంద్రం అనుమతి

తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2వ పేజీలో..



బీఆర్ఎస్ లేకపోతే

## తెలంగాణ లేదు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

2లో.

యూఎస్ విద్యార్థులకు

## భారీ ఊరట

కోర్టు మొట్టికాయలతో

వీసా రద్దు నిర్ణయం వెనక్కి



2వ పేజీలో..


**వాషింగ్టన్, (నినాదం):** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. నిర్ణయాన్ని రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది.

## చిన్నారిని చంపి..

తల్లిపై సామూహిక అత్యాచారం



**చండీగఢ్:** రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసె లోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లల తో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్లచిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకె ళ్లారు. అక్కడ చిన్నారి గొంతు నులిమి హత్య చేసి చెత్తకుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వది లేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహ లోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్‌అనే వ్యక్తితోపాటు ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో

## సహాయక చర్యలు నిలిపివేత

నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్‌కర్నూల్, నినాదం):** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికి తీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు.

దారితప్పి వస్తున్న

## రాహుల్‌కు స్వాగతం





16నెలల కాంగ్రెస్ పాలనలో

రాచి రంపాన పెట్టారు

ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్

2వ పేజీలో..



## అంతమే అంతిమ లక్ష్యం


శాంతి చర్చల ఊసెత్తని సర్కార్

- మావోయిస్టులకు సీజీ సర్కార్ నో రిప్లై
- యుద్ధానికి సిద్ధమైన బలగాలు
- కరిగుట్టల్లో యుద్ధమేఘాలు
- వణికిపోతున్న పరిసర గ్రామాలు

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని స్థావరంగా చేసుకున్న ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అందుకే మావోయిస్టుల నుంచి శాంతిచర్చల ప్రతిపాదన పలుమార్లు వస్తున్నా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. మావోయిస్టుల మొదటి లేఖకి ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ స్పందించినా, చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడేలా నెల రోజులపాటు రెండు వైపుల కాల్పులు విరమిద్దామనే రెండవ లేఖకి ఎలాంటి రిప్లై లేదు. సర్కార్ మౌనం యుద్ధానికి సంకేతంగా తెలుస్తోంది. మావోయిస్టు అగ్రనేతలు లక్ష్యంగా కరిగుట్టల వైపు భద్రతా బలగాలు దూసుకుపోవడాన్ని బట్టి చూస్తుంటే యుద్ధం చేసి సాయుధ మావోయిస్టులను అంతం చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టమౌతోంది.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 26 (నినాదం) :** కరిగుట్టల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మావోయిస్టుల మందుపాతరలకు భద్రతా బలగాలు బలి అవుతారా లేక జవాన్ల కాల్పుల ధాటికి మావోయిస్టులు మరణిస్తారా అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇరుపక్షాలు చావోరేవో అన్నట్లుగా యుద్ధానికి సిద్ధమైనాయి. అక్కడ ఏ క్షణంలో ఏమైనా జరగవచ్చు. ఏ వార్త అయినా వినివచ్చు అనిపిస్తోంది. అందుకే అందరిచూపు ఇపుడు కరిగుట్టలపై పడింది. అక్కడ ఏమి జరుగుతుందనేది తెలుసుకోవడానికి జనం ఆసక్తి చూపుతున్నారు. మీడియా సైతం వాస్తవ సమాచారాన్ని అందించడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది. ఒక్కసారిగా కరిగుట్టలు దేశంలో ఎందుకు చర్చనీయాంశమైనాయనేది పరిశీలిస్తే.. కగార్ దాడి నుంచి రక్షణ పొందడానికి కరిగుట్టల్లో అడుగడుగునా మందుపాతరలు అమర్చినందున చుట్టుప్రక్కల గ్రామాల ప్రజానీకం ఎవరూ అటువైపు రావొద్దని ఏప్రిల్ 8న మావోయిస్టు పార్టీ వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో లేఖ విడుదలైంది. కరిగుట్టలు అందరి దృష్టిని ఆకర్షించడానికి ఈ లేఖ మూలం. సామాన్య ప్రజానీకానికి ఎలాంటి హాని జరగవద్దనే ఉద్దేశ్యంతో ముందుచూపుగా మావోయిస్టు పార్టీ విడుదల

02



టీడీపీకి వెనుకబడిన

## వర్గాలే వెన్నెముక

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

మత్స్యకారుల 'సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు



**బెంగుళూరు,(నినాదం):** టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు.

కాశ్మీర్‌లో శాంతి

## జీర్ణించుకోలేని పాక్

దాడుల వెనక ఉగ్ర కుట్రకు పాక్ హస్తం

ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విశాఖపట్నం, (నినాదం): :** ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేవారు.. పహల్గామ్‌లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్చగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుందని అగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం



కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులుకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు.. ఇక, సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సత్యకుమార్ యాదవ్.. అంతేకాదు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.. ఈ సమయంలో భారత్ ప్రజల ఐక్యతగా నిలబడాల్సిన సమయం ఇదే అంటూ పిలుపునిచ్చారు.. దేశ సమగ్రతకి కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..

## 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం

పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు

భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సీఎం రేవంత్



**హైదరాబాద్,(నినాదం):** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు.

కానీ ఉద్యోగాలు లేవు.

యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం

02

## మండుటెండ.. జాగ్రత్తలే అండ

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

తగ్గుతున్న నీటి వనరులు

ఎండ వేడికి ఉక్కిరిబిక్కిరవుతున్న జనం

జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు




ప్రస్తుతం వేసవి కావడంతో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఎండ తీవ్రత తట్టుకోలేక జనం అల్లాడుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బయటకు రావడానికే జంకుతున్నారు. రోజు వారి పనులు చేసుకోవడానికి భయటకు వెళ్లాలంటేనే వెనకడుగు వేస్తున్నారు. కాని రోజు వారి పనులు చేసుకునే వారికి తప్పనిసరి అవుతుంది. దీంతో కొంత మంది ఎండ వేడికి డీహైడ్రేషన్‌కు లోనవుతున్నారు. గత మూడు రోజుల్లో వడగాల్పులు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదుగురు మృతి చెందారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు సైతం అడుగంటుతు న్నాయి. తాగు నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రభుత్వం తాగునీటి కొరత తీర్చేందుకు చర్యలు చేపట్టా లని ప్రజలు వేడుకుం టున్నారు

- కరీంనగర్ బ్యూరో ( నినాదం)



3

## 300 గుడిసెలు దగ్ధం!



**రంగారెడ్డి,(నినాదం):** హయత్‌నగర్ పరిధి కుంట్లూరులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3 సమీపంలో మంటలు ఎగసిపడుతున్నాయి. కాలనీ సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెల్లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇప్పటికే 300కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. కొన్ని గుడిసెల్లో 30 వరకు గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. భారీగా మంటలు చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు.

లిక్కర్ కేసులో

## సిట్ దూకుడు

సజ్జల శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్

**విజయవాడ, (నినాదం):** మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రోఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డికి వచ్చేనెల 6 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. శనివారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డిని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. విచారణలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. కాగా.. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం వెలుగు చూసింది. ఈ స్కాంపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేపట్టింది. ఈకేసు విషయంలో సిట్ అధికారులు వేగంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఇదే కేసులో రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

ఈ స్కాంలో ఎవరున్నా విడిచి పెట్టవద్దని ఏపీ ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. దీంతో సిట్ అధికారులు ఈ కేసు విషయంలో దూకుడు పెంచారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణంలో మరో కీలక వ్యక్తి సజ్జల శ్రీధర్ రెడ్డిని ని(శుక్రవారం) సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సిట్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున విజయవాడకు అధికారులు తరలించారు. మద్యం కుంభకోణంలో కమీషన్ల వ్యవహారంలో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం విధానం మార్పు, కమిషన్లు, లోకల్ బ్రాండ్లపై జరిగిన సమావేశాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే విషయాన్ని మీడియాకు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కూడా చెప్పారు.



కర్నూలులో స్పై డిస్టలరీను స్వాధీనం చేసుకుని మద్యం తయారీ చేయించారనే ఆరోపణలు సజ్జల శ్రీధర్ రెడ్డిపై ఉన్నాయి. సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలోని కొంతమంది నేతల్లో ఆందోళన నెలకొంది. సిట్ కార్యాలయం లో శ్రీధర్ రెడ్డిని సిట్ అధికారులు విచారించారు. మద్యం లావాదేవీలు, కమిషన్ల వ్యవహారాలపై అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. ఈ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# అంతమే అంతిమ లక్ష్యం

చేసిన లేఖ ఇపుడు మావోయిస్టుల ప్రాణాలకే ముప్పు తెచ్చిపెడుతోందని చెప్పక తప్పదు. మావోయిస్టుల లేఖని బట్టి కరిగుట్టల్లో కీలకనేతలు ఉన్నారనేది స్పష్టం. అయితే భవిష్యత్తు కార్యాచరణ, పునరావాసం రచించడంతోపాటు శాంతిచర్చల్లో చర్చించే అంశాలను ఫైనల్ చేయడం కోసం మావోయిస్టు అగ్రనేతలు మాత్రమే అక్కడకు చేరుకున్నారా లేక ఇటీవల జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నష్టంతో ఆత్మస్థైర్యం కోల్పోతున్న క్యాడర్‌కి తగిన సూచనలు, సలహాలు అందించి అవసరమైన శిక్షణ ఇచ్చి క్యాడర్‌లో ఆత్మస్థైర్యం పెంపొందించే 'సేఫ్ జోన్'గా భావించి కరిగుట్టల్లో పక్కాప్లాన్ ఏర్పాట్లు చేసుకున్నారా లేక కరిగుట్టల్లో తలదాచుకున్నట్లు లీకేజి సమాచారం ఇచ్చి భద్రతా బలగాలు వచ్చే లోయలు, గుట్టలు ఆసరా చేసుకొని గెరిల్లా యుద్ధతంత్రాలతో జవాన్లను దెబ్బతీయాలనేది మావోయిస్టుల వ్యూహమా అనేది తెలియడం లేదు. మావోయిస్టుల ఎత్తుగడలను ముందే పసిగడుతున్న నిఘా బృందం ఇచ్చే సమాచారం ఆధారంగా ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాలతో ఒకవైపు డ్రోన్లు, మరోవైపు హెలికాప్టర్లతో చేస్తున్న గగనతల గాలింపు చర్యల్లో భాగంగా బాంబులు కూడా వేస్తున్నట్లుగా అనధికార సమాచారం అందుతోంది. గగనతల దాడులను పోలీసులు ఇంతవరకు ధృవీకరించలేదు. అయితే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజానీకానికి వినిపించే భారీ పేలుడు శబ్దాలు గగనతల బాంబులు కాకపోవచ్చని, భూమార్గాన జరిగే కాంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా బాంబు డిస్పోజబుల్ టీమ్ ముందుగా అడవుల్లో గుర్తించి నిర్వీర్యం చేస్తున్న మందుపాతరల పేలుడు శబ్దాలు కావొచ్చని పోలీసులు అనధికారికంగా చెబుతున్నారు. అయితే కాంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్న జవాన్లు వడదెబ్బ బారినపడి అస్వస్థతకి గురైనప్పటికీ, డీ హైడ్రేషన్ లేదా గాలింపు చర్యల్లో జవాన్లు గాయపడిన సందర్భంలో వారికి వెంటనే తగిన చికిత్స అందించడానికి ఆసుపత్రులకు తరలించడం కోసం హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే అంతా అనుకున్నట్లుగా జరిగితే కరిగుట్టల్లోనే ఆఖరి యుద్ధం జరుగుతుందని పోలీసువర్గాల అంచనాలో ఉన్నట్లు సమాచారం.

**ఉత్కంఠ నడుమ షికార్లు చేస్తున్న పుకార్లు**

2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పంతానికి తగినట్లుగానే వేల సంఖ్యలో కేంద్ర, సీజీ రాష్ట్రానికి చెందిన సిఆర్‌పిఎఫ్, కోబ్రా, గ్రేహౌండ్స్, డిఆర్‌జి, బస్తర్ ఫైటర్స్ బలగాలు ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి తెలంగాణ సరిహద్దు కరిగుట్టల వైపు దూసుకవస్తున్నట్లు తెలుస్తోంది. కరిగుట్టల వైపు నుంచి తప్పించుకొని మావోయిస్టులు తెలంగాణ భూభాగంలోకి అడుగుపెడితే అరెస్టు చేయడానికి రాష్ట్ర బలగాలు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో రెయింబవళ్ళు కాపలా కాస్తున్నాయి. ఒకవైపు ముమ్మరంగా గాలింపు చర్యలు జరుగుతుండగా మరోవైపు ప్రధాన రహదారులపై కాపుగాచి వాహనాలు తనిఖీ చేస్తూ అనుమానిత వ్యక్తులను పోలీసులు ఆరా తీస్తున్నారు. పెద్ద సంఖ్యలో మోహరించిన బలగాలను బట్టి కరిగుట్టల్లో ఏదో జరగబోతోందనే ఉత్కంఠ నెలకొంది. అయితే మీడియా సృష్టించిన హైలెట్స్‌కి తగినట్లుగానే కరిగుట్టలపై గగనతల దాడుల్లో పెద్ద సంఖ్యలో (36 మంది) మావోయిస్టులు మరణించినట్లుగా శనివారం పుకార్లు షికార్లు చేశాయి. ఎన్‌కౌంటర్ జరిగిందంట కదా..ఎంతమంది చనిపోయారని ఆసక్తిగా తెలుసుకోవడం కోసం పాత్రికేయులకు పలువురు ఫోన్లు చేసి అడగడం గమనార్హం. అయితే అటు ఛత్తీస్‌గఢ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల మీడియా ప్రతినిధులు కరిగుట్టల వైపు వెళ్ళి ఇబ్బందులు కొనితెచ్చుకోకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రెండు రాష్ట్రాల పోలీసులు మీడియాకి నో ఎంట్రీ చెబుతున్నారు. యుద్ధ వాతావరణం నేపథ్యంలో సామాన్య ప్రజానీకాన్ని సైతం అడవుల్లోకి వెళ్ళనీయడం లేదు. పోలీసుల నుంచి అధికారిక ప్రకటన వెలువడితే తప్ప కరిగుట్టల్లో ఏమి జరుగుతుం దనేది తెలియకుండా ఉంది. అప్పటి వరకు అన్నీ ఊహాగానాలే అనుకోక తప్పదు....

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

హైదరాబాద్,(నినాదం): ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మేడిగడ్డలో ప్రాజెక్టును కట్టి దానిని మేడిగడ్డలోనే కూల్చేట్లు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్‌ఎ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో నిర్మాణం, మేడిగడ్డలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్‌ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్‌ఏ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్‌ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుం దని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.కాళేశ్వరం కట్టకుండానే డబ్బులు తీసుకున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వాడెవడైనా కాళేశ్వరం కడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్‌ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే మొత్తం కొట్టుకుపోతాయి. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహెట్టి సరైన ప్రాంతమని ఇంజనీర్లు చెప్పారు. తుమ్మిడిహెట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

**భారీగా ఆస్తుల గుర్తించిన ఎసిబి**

**మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు**

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ ఇరిగేషన్‌శాఖ మాజీఇఎన్‌సి హరి రాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ- ఇఇగాఉన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేంద్రం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఏసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సీ హరిరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్‌లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీఫ్లాట్లు గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

## 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

వైద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్ష మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం..5 లక్ష యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

**ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య**

**రాజన్నసిరిసిల్ల, (నినాదం):**

సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది.సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రన్యారావుకు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురు

ఈ కేసులో రన్యారావుకు బెయిలు ఇవ్వకూడదని డీఆర్ఐ అధికారులు న్యాయస్థానంలో వాదనలు వినిపించిన అనంతరం న్యాయమూర్తి జస్టిస్ ఎస్.విశ్వనాథ్ శెట్టి నిందితుల పిటిషన్‌ను తోసిపుచ్చారు.దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ రన్యారావు గత నెలలో బెంగళూరు విమానాశ్రయంలో దొరికిపోయిన విషయం తెలిసిందే. ఆమె వద్ద నుంచి 14.7 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఈ కేసులో రన్యా సహా ముగ్గురిని అరెస్టు చేశారు. ముందుగా ఆమె తనను ఇందులో బెదిరించి ఇరికించారని.. తనకేమీ సంబంధం లేదని తప్పించుకోవడానికి ప్రయత్నించినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే దర్యాప్తులో భాగంగా ఈ అక్రమ రవాణాలో కొన్నేళ్లుగా ఆమె ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిసిందన్నారు. ఆభరణాల వ్యాపారి సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు. అతడిని ఏప్రిల్ 7 వరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దీంతో బెయిల్ కోసం రన్యారావు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. బెయిల్ విషయంలో ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానం, 64వ సెషన్స్ కోర్టులో ఇప్పటికే ఆమెకు నిరాశ ఎదురైంది.

## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

**కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ,, (నినాదం):** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## మహారాష్ట్రలో 5వేలమంది పాకిస్థానీలు

**ముంబై (నినాదం):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే, మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఇందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు.రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యి మంది ఉన్నారు. వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారని మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడించారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్‌లోనే ఉంటున్నారని అన్నారు. కొందరు వివాహం చేసుకోగా.. మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం (ఒశ -షు ఉరూ) కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన వారు ఏప్రిల్ 27లోగా వెళ్లిపోవాలని సూచించామని యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటు-ందన్నారు. ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందని పేర్కొన్న భారత్.. మన దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి



**హైదరాబాద్, (నినాదం):** సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలం గా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు..8లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడు తుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోం దన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మార్గం చేశారో అర్థం అవుతోందన్నారు.ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని.. ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## అహ్మదాబాద్‌లో పోలీసుల విస్తృత గాలింపు

**గాంధీనగర్, (నినాదం):** జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లాదేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడిం చారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారా ష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తిం చి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మ దాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందనీ భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేసిన విషయం విదితమే.

## వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

**చెన్నై (నినాదం):** మ వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

**16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు**

**ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్**

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈమేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెసులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య**



**సిద్దిపేట, (నినాదం):** : బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్ల÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

## విజయవాడకు బ్రాండ్ ఇమేజ్: కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, (నినాదం):** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు- ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.

# మండుటెండ.. జాగ్రత్తలే అండ

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- తగ్గుతున్న నీటి వనరులు
- ఎండవేడికి ఉక్కిరిబిక్కిరవుతున్న జనం
- జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు





**కరీంనగర్ బ్యూరో (నినాదం):** ప్రస్తుతం వేసవి కావడంతో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఎండ తీవ్రత తట్టుకోలేక జనం అల్లాడుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బయటకు రావడానికే జంకుతున్నారు. రోజు వారి పనులు చేసుకోవడానికి భయటకు వెళ్లాలంటేనే వెనకడుగు వేస్తున్నారు. కాని రోజు వారి పనులు చేసుకునే వారికి తప్పనిసరి అవుతుంది. దీంతో కొంత మంది ఎండ వేడికి డీహైడ్రేషన్‌కు లోనవుతున్నారు. గత మూడు రోజుల్లో వడగాల్పులు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదుగురు మృతి చెందారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు సైతం అడుగంటుతున్నాయి. తాగు నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రభుత్వం తాగునీటి కొరత తీర్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. అలాగే స్వచ్ఛంధ సంస్థలు చొరవ తీసుకుని చిలివేంద్రం లాంటివి ఏర్పాటు చేస్తే ఎండాకాలంలో ప్రజలకు కొంతైనా ఉపశమనం కలిగినట్లవుతుంది. బాడీ ఉష్ణోగ్రతకు తగినట్లుగా తాగు నీరు తీసుకోకపోవడం వల్లే ప్రజలు డీహైడ్రేషన్‌కు లోనై అస్వస్థతకు గురవుతారని డాక్టర్లు పేర్కొంటున్నారు. మార్చి చివరి వారం నుంచి మొదలైన ఎండల వేడి తీవ్రత ప్రస్తుతం 36 నుంచి 42 డిగ్రీల వరకు చేరుకుంది. మున్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎండలు పెరిగే కొద్ది వడగాల్పులు ఎక్కువై వడదెబ్బ తాకే అవకాశాలున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఎండా కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు వెళ్లకపోవడమే మంచిదని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎట్టి పరిస్థితుల్లో ఇల్లు విడిచి బయటకు వెళ్లకూడదని, ఒకవేళ ఎవరైనా అస్వస్థతకు గురైతే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచిస్తున్నారు.

**ఇవీ జాగ్రత్తలు:**

1) రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీరు సేవించాలి
2) బయటకు వెళ్లేటప్పుడు రుమాలు, క్యాప్ ధరించాలి. ముక్కులోకి, చెవుల్లోకి గాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలి.
3) ఎక్కువగా ద్రవపధార్థాలు సేవించాలి.
4) తప్పని సరి అయితే తప్ప బయటకు వెళ్లొద్దంటున్నారు.
5) మసాలాలు, వేపుళ్లు తగ్గించాలి.
6) వేడి పదార్థాలు ఎక్కువగా తినకూడదని హెచ్చరిస్తున్నారు.
7) కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలి
8) నిమ్మరసం, ఉప్పు, చక్కెర కలుపుకుని తాగాలి
9)వడదెబ్బతో ఎవరైనా అస్వస్థకు గురైనట్లయితే వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి తల నుంచి కాళ్ల వరకు తడిగుడ్డతో తుడవాలి. గాలి ఆడే విధంగా చూసుకోవాలి. తేరుకున్నాక ఓఆర్ఎస్ ద్రావణం తాగించి ఆసుపత్రికి తరలించాలి.
10) ఎవరైనా వాంతులు విరోచనాలతో బాధపడుతుంటే వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT COURT ATL.B.NAGAR**
**O.S.NO: 381 OF 2025**
Between:
Sri Madathil Devadas,S/o Late V.C.Vasudevan Nair,Age: 66 years, Occ: House Hold, R/o:FT G-3, Ground Floor, NavjivanApts,Vijayapuri Colony, Tarnaka, Secunderabad-17.
Smt.Ayikkara Drishya Nair D/o.Madathil Devadas, Age: 32 years, Occ:Pvt Employee, R/o:Plot No.306/A,Defence Colony, Near New Manjira Water Tank,Sainikpuri,Hyderabad-94.
....Plaintiffs
**And**
**1.**The Mandal Revenue Officer, Ghatkesar Mandal Office at Ghatkesar, Medchal-Malkajgiri District
**2.**To all concerned ...Defendants
Please take notice that the about suit is filed for declaration to declare the plaintiffs as legal heirs of Late A.Sandya Devi @Sandya Devi Nair and to the said Schedule A and Achedule B Properties. The suit is posted on 07-05-2025 for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above court at 10.30 AM on the above said date, as otherwise the matter will be decided on merits. **SCHEDULE OF SCHEDULE "A" PROPERTY:** Open Plot bearing No. 1014/4, in Survey Nos 63 & 67 of Srinidhi Homes admeasuring 200 Sq. yards equivalent to 167.2 Sq.mts situated at Kondapur Village and Grampanchayat, Ghatkesar Mandal, Ranga Reddy District and bounded by :- NORTH: Site No. 1014/5; SOUTH: Site No. 1014/3, EAST: Site No 1014/14, WEST: 30' Feet Wide Road. **SCHEDULE OF SCHEDULE "B" PROPERTY:** Open Plot bearing No. 1256, in Survey Nos 271, 279, 280, 281, 282, 283, 284, 287 & 288 of Srinidhi Homes admeasuring 300 Sq. yards equivalent to 167.2 Sq.mts situated at Aushapur Village and Grampanchayat, GhatkesarMandal, Ranga Reddy District and bounded by :-NORTH: Plot No. 1257, SOUTH: Plot No. 1255, EAST: Plot No. 1258/11, WEST: 30' Feet Wide Road
**//By order of Court//**
**CH.Ravinder Rao, V.N. Annapurna**
**Advocates,**
**Off Cum Res:**
Prashanth nagar,Vanasthalipuram
Ranga Reddy District,Tel-500070
Mobile No.9848944199

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, భీమ్ భరత్





**చేవెళ్ల, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** కస్టమర్లకు వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి అసెంబ్లీ రీచార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం మోకిల గ్రామ చౌరస్తా వద్ద చెవుల అరుణ్ కుమార్, మహేందర్ గారు (గొల్లగూడ ) నూతనంగా ఏర్పాటు చేసిన మసాలా వైభవం మల్టి కుసైన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యుడు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటించి వినియోగదారుకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య గారు చేవెళ్ళ మాజీ సర్పంచ్ ఆగిరెడ్డీ , పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి , మధుసూదన్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ప్రశాంత్ అస్తర్ ఇంద్ర రెడ్డి , శరత్ రెడ్డి , శ్రీకాంత్ ఎంపీటీసీ గణేష్ , కేబుల్ రాజు, శ్రీధర్ , మరియు తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రమూకలకు ఉరిశిక్ష వేయాలి

- ఉగ్ర దాడి ఘటనపై చేవెళ్ల కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యుల నిరసన ర్యాలీ




**చేవెళ్ల, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** జమ్ము కాశ్మీర్ జిల్లాలో పహాల్గాం అమాయక పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత దారుణంగా హతమార్చిన ఉగ్రవాదులను ఉరితీయాలని చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి, పెద్ద ఎత్తున్న నిరసనగా ర్యాలీ నిర్వహించారు.దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భారతదేశ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లోని పహాల్గం ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు.ఉగ్రముకల దాడిని తీవ్రంగా ఖండిస్తామన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, పాండురంగారెడ్డి, బాలస్వామి, మల్లేష్ సురేష్, యాదిరెడ్డి, బి రామకృష్ణ, మహేందర్ గౌడ్, టి మహేష్, రవీందర్, ప్రవీణ్ రెడ్డి, డి శ్రీను గోపాల్ ప్రభాకర్, ప్రశాంత్, ప్రవీణ, పూజ సిహెచ్ రవీందర్, సురేందర్, మల్లేష్ యాదవ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో క్యాండిల్ ర్యాలీ

- పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్26,(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడీకి నిరసనగా మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధి ఎన్ఎండిసీ కాలనీ లో క్యాండిల్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బీకే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యశోదలో రోబోటిక్ న్యూరో సర్జరీ, న్యూరో ఎండోస్కోపీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ప్రారంభం






- స్కల్ బేస్ ఎండోస్కోపీ 2 రోజుల అంతర్జాతీయ సమ్మిట్, లైవ్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** బ్రెయిన్ సర్జరీలను ఇదివరకు ఎన్నడూ లేనంత ప్రభావశీలంగా, సమర్థంగా విజయవంతంగా రూపొందించిన న్యూరో-ఎండోస్కోపీ స్కల్ బేస్ సర్జరీ ఇందుకు కారణం అవుతున్నది. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్న "స్కల్ బేస్ ఎండోస్కోపీ సమ్మిట్-2025" 2 రోజుల ఇంటర్నేషనల్ సమ్మిట్ అండ్ లైవ్ వర్క్ షాప్‌ను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్. క్రిస్టినా జెడ్ చోంగ్తు ఐఏఎస్ శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలలో బ్రెయిన్ ట్యూమర్ రోగులకు న్యూరో ఎండోస్కోపిక్ లేదా ఎండోస్కోపీ ద్వారా నిర్వహించబడే నాడీ సంబంధిత బ్రెయిన్ సర్జరీలకు యశోద హాస్పిటల్స్ భారతదేశంలోనే మొట్టమొదటి "రోబోటిక్ న్యూరో సర్జరీ అండ్ న్యూరో ఎండోస్కోపిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక చక్కని వేదిక అవుతుందన్నారు. అనంతరం యశోద హాస్పిటల్స్, సీనియర్ న్యూరో సర్జన్ అండ్ స్కల్ బేస్ ఎండోస్కోపీ సమ్మిట్ కన్వీనర్, డాక్టర్. ఆర్. అయ్యదురై మాట్లాడుతూ... ఈ సమ్మిట్ భారతదేశంలోనే న్యూరో సర్జరీ రంగంలో నిర్వహించబడిన మొట్టమొదటి అంతర్జాతీయ "స్కల్ బేస్ ఎండోస్కోపీ సమ్మిట్" లైవ్ వర్క్ షాప్ అన్నారు. అనంతరం యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ, "స్కల్ బేస్ ఎండోస్కోపీ ఇంటర్నేషనల్ సమ్మిట్ అనేది ఎండోస్కోపిక్ ట్రాన్స్ ఆర్బిటల్ విధానంలో మరొక మైలురాయి, ఈ సమ్మిట్ లో ఎండోస్కోపిక్ స్కల్ బేస్ అనాటమీ యొక్క సంక్లిష్ట చికిత్సలు, వైద్య రంగంలో సవాళ్లు దేశ విదేశాల నుండి వచ్చిన ప్రఖ్యాత న్యూరో వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని, 3D అనాటమీ సెషన్ల ద్వారా పంచుకోవడానికి ఒక సరైన వేదికగా నిలిచిందన్నారు. యూనిట్ హెడ్ డాక్టర్. విజయ్ కుమార్, మాట్లాడుతూ.. యశోద హాస్పిటల్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరాలజీ అండ్ న్యూరో-సర్జరీ బృందం మరియు 500 మందికి పైగా న్యూరో సర్జన్లు, న్యూరాలజిస్ట్‌లతో పాటు ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన ప్రఖ్యాత న్యూరో వైద్య నిపుణులు ఈ సమ్మిట్‌లో పాల్గొని ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేసారని డాక్టర్. విజయ్ కుమార్ తెలిపారు.

## కర్రెగుట్టలో కాల్పులను నిలిపివేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిష్టులతో చర్చలు జరపాలి
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర నేత ప్రొఫెసర్ హరగోపాల్



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఛత్తీస్ ఘడ్ -తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులలోని కర్రెగుట్టలో కాల్పులను కేంద్రం ప్రభుత్వం నిలిపివేయాలి పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మధ్య భారతంలో ఆదివాసుల హననాన్ని ఆపాలని, ప్రజాస్వామ్య, రాజ్యాంగం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలన్నారు. దేశంలో శాంతియుత వాతావరణం ఏర్పాటుకు కేంద్రం చర్చలు జరపాలని, విప్లవ పార్టీలు, ప్రభుత్వాల మధ్య చర్చలు జరిగితే అందరికీ ఉపయోగకరమన్నారు. మావోయిస్టు-కేంద్రం మధ్య జరుగుతున్న పోరాటంలో... ఆదివాసీలు బలి అవుతున్నారని, బ్రిటిష్ కాలం నుంచి మావోయిస్టు పార్టీ ఉన్నదన్నారు. ఆదివాసి ప్రజలు భయానక వాతావరణంలో ఉన్నారని, శ్మశానంలో చర్చలు జరపాలని కేంద్రం అనుకుంటున్నది, పోరాటం చేస్తున్న వారి తో శాంతి చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ లేఖలు రాసినప్పటికీ కరెగుట్టను వేలాది మందితో ముట్టడించడం సరికాదని, యుద్ధం అపాలని... సమాజ కోరిక మేరకు కేంద్రం ముందుకురావాలన్నారు. పోలీస్ క్యాంపులతో ఛత్తీస్గడ్ రాష్ట్రం నిండిపోవడంతో అమాయక ఆదివాసులకు పోలీస్ బుల్లెట్లకు బలికావటమే తప్పా సురక్షితంగా జీవించటానికి వేరే మార్గమే లేదన్నారు. మధ్యభారతంలో అపారమైన విలువగల ఖనిజవనరులను దేశ, విదేశీ వాణిజ్య, సామ్రాజ్యవాదులు కార్పొరేటర్లతో ఒప్పందాలు (ఎంవోయూ)లు చేసుకొని అందులోభాగంగా ఆదివాసులకు అండగా, రక్షణగా ఉన్న మావోయిస్టులను అణచివేత, హింసాకాండ ద్వారా అంతంచేసే, ఒక అప్రజాస్వామిక కేంద్రీకృత పాలన కొనసాగిస్తున్నదన్నారు. భారత ప్రజలను, భారత ప్రభుత్వ సైన్యాలే చంపడం మంచి పరిణామం కాదని గతంలో సుప్రీంకోర్టు కూడా తెలిపిందన్నారు. ఈ ఏకపక్ష హననాన్ని దేశ ప్రజలు, ప్రజాస్వామికవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. మేధావులు కూడా శాంతి చర్చలు జరపాలని, శాంతి చర్చల కమిటీ ఏర్పాటు చేసి ఇరువర్గాలను కాల్పులు విరమించి శాంతి నెలకొల్పాలని కోరారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ఇన్నారెడ్డి, రవిచందర్, తిరుపతయ్య, ఎం.వెంగల్ రెడ్డి, జనగం కుమారస్వామి, రమేష్‌చందర్, శాంతి, ఎం.గంగాధర్, రవీందర్, సుదర్శన్, కొడారి కుమారస్వామి, రామ, చంచు రాజేందర్, డాక్టర్ కృష్ణ కొణింతం, ఎం.ప్రవీణ్‌కుమార్, మాదాసి సురేష్, నున్న అప్పారావు, రమేష్‌సుందర్, శ్రావణ్, మర్రి మహేష్, క్రాంతి, అరసం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొన్నారు.

## శివాలయం ఘటనపై.. ఎంపీ రఘునందన్ తీవ్ర ఆగ్రహం

- రామాలయ స్థలంలో మదర్స ఎలా వచ్చింది?
- డీజీపీని ప్రశ్నించిన ఎంపీ రఘునందన్



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మెదక్ ఎంపీ రఘునందన్ రావు శనివారం డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర పోలీసు అధికారి (డీజీపీ)ని కలిసి సుదీర్ఘంగా చర్చించారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయ విగ్రహం ధ్వంసం ఘటనపై పోలీసులు సమయానికి స్పందించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం జరిగిన ఘటనపై రాత్రి వరకు పోలీసులు స్పందించలేదు. హిందూ కార్యకర్తలపై మాత్రమే నాలుగు కేసులు నమోదు చేశారు. నిందితుల పేర్లు అదర్స్ గా పేర్కొని భాజపా,హిందూ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారు అని రఘునందన్ ఆరోపించారు. మదర్సాలో ఉన్న పిల్లలను హిందువులే పోలీసులకు అప్పగించారు.ఇప్పటికే 19 మందిని జైలుకు పంపించారు, ఇంకా అరెస్టులు కొనసాగుతున్నాయి. సంఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు,కమాండ్ కంట్రోల్ ఉన్నా స్పందన లోపించింది. జిన్నారం మదర్సాలోని పిల్లలు భారతదేశానికి చెందారా? అనే ప్రశ్నను కూడా ఆయన డీజీపీ ముందు ఉత్పన్నం చేశారు. 12 ఏండ్లలోపు పిల్లలందరిలో హిందువులపై ద్వేషం ఎందుకు పెంచుతున్నారు? అని నిలదీశారు.అలాగే, జిన్నారం రామాలయ స్థలంలో మదర్స ఎలా వచ్చింది? అక్కడి మదర్సాలోని వ్యక్తులు ఏ దేశానికి చెందినవారు? అనే విషయాలను రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. శివనగర్, సదాశివపేట ప్రాంతాల్లోని మదర్సాలపై కూడా రఘునందన్ ప్రశ్నలు వేశారు. అహింసే మా ధర్మం. కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస కూడా తప్పదు అంటూ చివర్లో గట్టి హెచ్చరిక చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో 'స్కాలర్స్'కు ర్యాంకుల పంట

- బైపీసీలో జిల్లా ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు
- విద్యార్థులను సన్మానించిన కళాశాల యాజమాన్యం




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ బైపిసి ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వనపర్తి స్కాలర్స్ కళాశాల విద్యార్థులు జిల్లా ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడ్డాయి. బైపిసి ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బి.శిరీష 992, పి.శ్రవంతి 991, షాహిస్త తహ్నియ 990 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.సోనీ 992, డి.రాజు 989 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ లో బి.శృతి 917, కే.చందు 916, పి.హర్షిత 913 మార్కులు సాధించి కళాశాలకు వన్నెతెచ్చారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో టి.సుస్మిత 436, అలీషా షాజి 435, తేజా హరిణి 435, జి. సంధ్యారాణి 434, బి. మహాలక్ష్మి 433, ఆర్. శ్రావణి 432, అస్మ 432, జి.బాంధవి 430, టీ.బిందు 430, మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఏ.నర్మద 465, కే.శిరీష 463, ఎంజి.గీత 463, ఆర్.ప్రణవి 463, కే. విజయ కుమార్ 463 మార్కులు సాధించారు. సిఇసి ప్రథమ సంవత్సరంలో టి. శ్రావణి 341 మార్కులు సాధించింది. జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను పూల బోకెలతో అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, కళాశాల ప్రిన్సిపాల్ లను, విద్యార్థుల తల్లిదండ్రులను యాజమాన్య సభ్యులు అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ. శశిధర్, బి. మధుసూదన్ గుప్తా, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ పి.జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు, డాక్టర్ బి.నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డిలు ఉన్నారు.

## అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట, ఏప్రిల్ 26(నినాదం):** ఖానాపూర్, నర్సంపేటలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును శనివారం కలెక్టర్డాక్టర్ సత్య శారద పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో, ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కొనసాగుతున్న రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పరిశీలించారు.ఇళ్ల నమోదు చేసిన సమాచారాన్ని (డేటా), భౌతికం గా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, నర్సంపేట మునిసిపల్ కమిషనర్ జోనా, ప్రత్యేక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం పెద్దమందడి మండలంలోని అల్వాల్, జగత్ పల్లి, చిన్న మందడి, పెద్దమందడి, మణిగిల్ల గ్రామాల వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు సేద తీరేందుకు కొనుగోలు కేంద్రాల్లో టెంట్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేకుంటే సెంటరును మూసివేస్తామని హెచ్చరించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై ఉందని సూచించారు. తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు పెట్టడంలో ఆలస్యం చేయవద్దని, అలా చేస్తే బరువు తగ్గి రైతులు నష్టపోతారని సూచించారు. అనంతరం వెల్టూరు, మదనాపూర్ గోదాములు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

సంపాదకీయం

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

**రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి.**

తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అండదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే డోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

# విశాఖ ఉక్కు కర్మాగారం సాధించిన పోరాట యోధుడు అమృత రావు

## తమనంపల్లి అమృతరావు వర్ధంతి

తమనంపల్లి అమృతరావు. ఈ పేరు చాలా మందికి తెలియదు. 59 ఏళ్ళక్రితం విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఒక పోరాట యోధుని మొండి పట్టు, మొక్కవోని దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సఫలం కాగా, నేడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, పోరాడి తెచ్చుకున్న ఫ్యాక్టరీ ప్రైవేటు పరం కాబోతోంది. ఈ నేపద్యంలో నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం దీక్షా దక్షులై విజయం సాధించి గొప్ప పోరాట యోధుని గుర్తుకు చేసుకోవాల్సిన తరుణం, సందర్భం.

విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు 57ఏళ్లు దాటినా తెలుగు ప్రజల హృదయాలలో ప్రతిధ్వనిస్తున్న నినాదమది. మరచి పోలేని జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తించే అలాంటి నినాదాన్ని అమృత తుల్యం చేసి, శాశ్వతం చేసిన మహనీయుడు తమనంపల్లి అమృతరావు. అలా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు, తద్వారా ఆధునిక విశాఖ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వం, అనిర్వచనీయం. అమోఘం.

1920 అక్టోబరు 21 తేదీన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం విశదల గ్రామంలో ఆరుళప్ప అన్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్న తనం నుండి రాజకీయాల మీద ఆసక్తి ఎక్కువ ఉండేది. కర్నూలు జిల్లా డోన్లో విద్యాభ్యాసం చేసిన అమృతరావు చిన్న వయస్సు లోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కొంతకాలం పనిచేశారు. నైజాం ప్రాంతంలో జరిగిన రజాకార్ల ఉద్యమంలో పాల్గొన్న అమృత రావు నిజాం రైల్వే శానిటరీ ఉద్యోగ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. భాషా ప్రాతి పదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం పంతులు నివాస గృహం ఎదుట నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేస్తున్న దీక్ష






నేపథ్యంలో పలువురు రాష్ట్ర నాయకుల సూచన మేరకు నిరాహార దీక్షను విరమించారు.

విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం అప్పట్లో ప్రకటన చేసినా కూడా అది ఆచరణకు నోచుకోలేదు. దాంతో, రాష్ట్ర, కేంద్ర పాల కుల ఉదాశీనత ఓ వైపు, మరో వైపు ఉక్కు పరి శ్రమ వేరే రాష్ట్రాలకు తరలి పోతుందన్న ఆందోళన నేపధ్యంలో చెప్పిన మాటకు కట్టుబడి విశాఖలో ఉక్కు

పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిందేనని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే. అంతవరకూ విశాఖకు ఉక్కు పరిశ్రమ కావాలని కోరిన వారే తప్ప దాని, ఆచరణాత్మక కార్యక్రమాలు చేపట్టింది లేదు. పతాకస్థాయికి చేర్చి భారీ ఉద్యమాన్ని నిర్మించిన ఘనత మాత్రం అమృతరావుదే నని చెప్పాలి. ఆ 1966 సంవత్సరం అక్టోబర్ నెల 14వ తేదీ ఆరో ఓ మహెూద్యమానికి శ్రీకారం చుట్టిన రోజు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు.

అమృతరావు విశాఖ కలెక్టరేట్ వద్ద ఆమరణ దీక్ష చేపట్టగా.. "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు"నినాదంతో ఆంధ్ర దేశాన్ని కుదిపేసింది.

ఆ ఉద్యమంలో 32 మంది ప్రాణాలను కోల్పోయారు. విద్యార్థులు బందులు నిర్వహించారు. ఈ దీక్ష రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులను కదిలించింది. వామపక్షాలను ఉద్యమం వైపు అడుగులు వేయించింది. అన్ని రాజకీయ




పక్షాలతో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తెన్నేటి విశ్వనాధం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు. రోజులు గుడు స్తున్నా. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా అమృతరావు వెనక్కు తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ఉక్కు కల్పమే చూపించారు.

అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, అప్పడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు.

అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పాటు, ఎంపీలు, మంత్రులు అంతా కూడా ఆయనను దీక్ష నుంచి విరమించు కోమని కోరారు. అదేం కుదరదు కచ్చితమైన ప్రకటన రావాల్సిందే, లేదా నా చావును అంతా చూడాల్సిందేనని భీష్మించుకు కూర్చున్నారు.

కాసు బ్రహ్మానందరెడ్డి ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లి అక్కడి పెద్దలను కలసి విశాఖ ఉక్కు ఉద్యమాన్ని గురించి వివరించారు. అప్పటికే కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసు కున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమృతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఆయన సతీమణి చిరంజీవి కూడా గుంటూరులో విశాఖ ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్ష చేయడం గమనార్హం.

అమృతరావు తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయదలచి గాంధీజీ మిషన్ అనే సంస్థను స్థాపించారు. 1956లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మధ్య నిషేధ కార్యకర్తల మండలికి సభ్యులయ్యారు. గుంటూరు పట్టణం లో పొట్టి శ్రీరాములు నగర్ ఏర్పాటుకు కృషి చేసి వందలాది నిరు పేదలకు వసతి సౌకర్యం కలిగించారు 1971లో జై.ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్ర సేవను స్థాపించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోవారి అభ్యున్నతికి కృషి చేశారు. అమృతరావు హైదరాబాద్ జంట నగరాలలో సెట్విన్ బస్సుల ఏర్పాటుకు కృషి చేశారు. జాతీయ ప్రొహిబిషన్ కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరించారు. మన పుణ్యభూమి వారపత్రికకు సంపాదకులుగా వ్యవహరించిన అమృతరావు 1989 ఏప్రిల్ 27న కన్నుమూశారు. ప్రజల కోసం అమృతరావు పోరాటం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండుతో మొదలైంది. ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు రక్తంతో లేఖ రాశారు. మద్రాసులో సీఎం కార్యాలయం ఎదుట దీక్షకు కూర్చున్నారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు ఆ దీక్ష విరమించారు. అనంతరం విశాఖ ఉక్కు కోసం పోరాటంలో భాగంగా దీక్ష చేశారు. 1978లో కొత్తగా ఏర్పడిన తాడికొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్రెడ్డి, చంద్రబాబుతో కలిసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ తొలి ఛైర్మెన్గా పనిచేశారు. 1989లో కన్ను మూశారు. ఆ సమయంలో అంత్యక్రియల ఖర్చుల కోసం కూడా కుటుంబసభ్యులు వేరే వారిపై ఆధారపడాల్సి వచ్చిందని ఆయన మనవడు మోహనగాంధీ వివరించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# ఆత్మరక్షణలో పాక్ నేతలు

### సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల
#### తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లామాబాద్:**


పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతు న్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్ప డం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదిలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, చెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### పహల్గామ్ దాడిపై
# నిష్పాక్షిక విచారణ జరగాలి

#### తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
#### భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
#### సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
#### పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

**ఇస్లామాబాద్:**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్



కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

### ఆదరించే స్నేహం
# ఆదర్శనీయమైనదే....

ప్రపంచంలో ప్రతి మనిషి సంఘజీవి.మనిషి జీవితం మొదలుకొని ఎన్నో బంధాల కలియిక ఉంటుంది.తల్లిదండ్రులు మరియు రక్త సంబంధికులయిన అక్కలు,చెల్లెలు,అన్నలు, తమ్ముళ్లు,భార్య పిల్లలు ఇలా ఎన్నో రకాల బంధాలు బాధ్యతలతో ముడిపడుతూనే ఉంటాయి.కానీ ఈ సృష్టిలో ఎలాంటి సంబంధంలేకుండా కేవలం ఒక పరిచయం అనే పదంతో మొదలై ప్రాణం పోయేంత వరకూ గుర్తుండే గొప్ప ఆత్మీయ అనుబంధం స్నేహం.స్నేహం అనే పదం మూడు అక్షరాలు అయిన ఈ ముల్లోకాలలో కూడా దీని ఆవశ్యత ఆవరించి ఉంది.కులం, ప్రాంతం,వర్గం, మతం,వయస్సు అనే వాటికి అతీతమైది స్నేహం.దోస్తానా అంటే దరి చేరని మనసు ఈ లోకంలో ఉండాదు.చదువుకూనే రోజుల్లో స్కూల్ లో, కాలేజీ లో, యూనివర్సిటీలో,జాబ్ చేసే కంపెనీలలో ఇలా ఒకటి ఏమిటి ఏ రంగం లోనైనా ఆత్మీయత,అనుబంధం కలిగిన ప్రేమ తో కూడిన మాట తీరుతో స్నేహం మొదల వుతుంది. స్నేహనికి అంతస్థులు,ఆస్తులు అవస రంలేదు కేవలం అర్థంచేసుకూనే గుణం, సహనంతో కూడిన మనసు ఉంటే చాలు. జీవితంలో బాధ అయిన సంతోషం అయిన నిర్మోహమాటంగా,నిర్భయంగా చెప్పుకూనేది ఒక దోస్త్ తోనే.మనం చేసే నూతన కార్యక్రమాల గురించి కానీ కొత్తగా చేసే ఆలోచనలు గురించి కానీ స్నేహితుడికే చెప్తాం.మనం తీసుకునే ఆలోచనాలలో తప్పులు ఉన్న విమర్శించే ధైర్యం కూడా స్నేహితునికి ఉండాలి ఆ విమర్శాలను స్వీకరించే మంచిలక్షణం కూడా మనం వంతు అయిఉండాలి. ఫ్రెండ్స్ అంటే అందరికి ఉంటారు, అందరూ ఫ్రెండ్ షిప్ చేస్తారు.కానీ అందులో బెస్ట్ ఫ్రెండ్,ఫ్యామిలీ ఫ్రెండ్ అంటారు.మరి మనలో ఎంత మంది బెస్ట్ ఫ్రెండ్స్ గా ఉంటున్నారు,ఎందరూ ఫ్యామిలీ ఫ్రెండ్ గా స్థానాన్ని పొందుతున్నారు.ఏ మనిషి అయిన మారడానికి ఏదో ఒక రోజు కావాలి.మారిన ఆరోజు ఆ మనిషిని అందరూ ప్రేమిస్తూ దగ్గర చేరుతారు మరని క్షణం ,మార్పులేని రోజు ఏ ఒకరు ఆ మనిషి వైపు చూడారు కానీ మారిన,మారకపోయిన,నీ జీవితాన్ని మార్చే రోజు రాకపోయిన ,వచ్చిన నీ వెంట ఉండే అరుదైన ఆత్మీయ భరోసా స్నేహితుడు.గుణాన్ని,వ్యక్తిత్వాన్ని,ప్రవర్తన ను చూడకుండా బాధలో బాధ్యతగా,కష్టాల్లో గుండె ధైర్యంగా,ఓటమి లో ఓదార్పునిచ్చే మాహెూన్న తమైన లక్షణాలు కలిగి ఉన్నది స్నేహం ఒకటే.తప్పు చేస్తే భయపడకుండా విమర్శించే ధైర్యం మరియు స్నేహితుని గెలుపును తన గెలుపుగా నిస్వార్థంగా లోకానికి చాటి చెప్పే ఔదార్యం,అపజయాల పొందిన నాడు బాసటగా వెంట నడిచే సైన్యం స్నేహానికి ఉండాలి.స్నేహి తుని గురించి వేరే తెలియని వాళ్లు తప్పుగా మాట్లాడుతూన్నప్పుడు వారించడం,చిన్న చిన్న అపోహలకు,గొడవలకు దూరమైన సమయంలో గతంలో ఎంతో మంచిగా ఉన్న స్నేహితుని గురించి వేరే వాళ్లతో తప్పుగా మాట్లాడటం,నిస్వార్థంగా,నిర్భయంగా మంచిని,చెడును స్నేహితునికి చెప్పడం, నమ్మకంతో కూడిన మాట్లాడే విధానం,



స్నేహితుని పట్ల,స్నేహం పట్ల నిజాయితీగా ఉంటూ అండదండగా ఉంటూ ఆర్థికంగానైనా, సామాజికంగానైనా,రాజకీయంగానైనా సలహాలు ఇవ్వడం,ఇలాంటివన్నీ ఆత్మీయనేస్తానికి, ఆదర్శనీయమైన స్నేహానికి చిహ్నాలు. ఆపదలో ఆదుకునే వాడు,అర్థం చేసుకూనే దోస్త్ ఒక్కడుం టే చాలు కోట్ల ఆస్తితో సమానం. ప్రస్తుతం సాంకేతిక కాలంలో ,డబ్బు వెంట పరుగులు తీస్తున్న నేటి మన సమాజంలో బంధాలను అంతస్థులు అనే బంధీఖానాలో బంధీస్తూ,విలు వలు పాతరేస్తూన్నారు.అయిన కొన్ని సంఘ టనాలను చూస్తే స్నేహం అనే గొప్ప అనురా గం,అనుబంధం బ్రతికే ఉందానివి స్తుంది. ఆకస్మికంగా మిత్రుడు మరణిస్తే తన స్నేహితు లంతా ఆర్థికంగా సహాయం చేయడం ,మర ణించిన స్నేహితునికి ఆడపిల్లలు ఉంటే వారిని చదివించడం,వారి పెళ్లిలకు సహాయ సహ కరాలు అందివ్వడం,దోస్త్ అనారోగ్యంతో బాధ పడుతూంటే ఆర్థికంగా సహాయం చేసి ఆరోగ్యం బాగా చేయించడం చూస్తూనే ఉన్నాం.ఫ్రెండ్ అంటే విందవినోదాలలో, పార్టీల్లో,సినిమాల్లో, షికార్లలో,డబ్బులు పెట్టి చిందులు వేసే వాడు మాత్రమే కాదు.ముఖంలో కవలికలను చూసి మనుసులోని బాధను గుర్తించే మనసతత్వం కలిగినవాడై,ఏ విషయంలో అయిన ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించే వాడై ఉండాలి. దూర్యోధనుడు,కర్ణుడు మరియు శ్రీకృష్ణుడు, కూచేలుడులాంటి మహనీయుల స్నేహం గొప్పతనం గురించి తెలుసుకూని ఆచరణలో పెట్టాలి కానీ నిం దారోపణాలకు, చెప్పుడుమా టలకు ,వెక్కిరితా లకు, పనికిరాని జోకులకు, అనవసరమైన సెటైర్లకు స్నేహన్ని ముడి పెట్టి దానికి ఉన్న విలువను దిగజారనివ్వ కుండా జీవితంలో ఎదురైన ప్రతి పరిచయాన్ని మంచి స్నేహంగా మలుచుకూని ఆత్మీయ స్నేహంగా సరిదిద్దుకొని ఆదర్శనీయమైన స్నేహితులుగా చరిత్రలో మిగిలిపోదాం.

**బండి.వంశీకృష్ణ గౌడ్**
**రంగయ్యపల్లి**
**రేగొండ**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9550837962**

# ధర్మరక్షణ మన శ్వాస కావాలి!

### (ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల, (నినాదం):** ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం,



అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.సత్పురుషులైన సద్గురువులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.



రుణాల రికవరీకి ఆస్తుల వేలానికి సిద్ధం

# మాజీ ఎంపి బుట్టా రేణుకకు ఎల్ఐసి షాక్

కర్నూలు,ఏప్రిల్26: ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును తీసుకున్న కేసులో వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల నుంచి రికవరీకి రంగం సిద్ధం అయ్యింది. తీసుకున్న అప్పుడు ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించినా లాభం లేకుండా పోయింది. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికి ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.

# చంద్రబాబు అప్పుడూ.. ఇప్పుడూ విలనే

**అనవసరంగా హీరోగా చూపిస్తున్నారు**

**ఏడాది పాలనలో ఒక్క హావిరీ నెరవేర్చలే**

**మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు**

**గుంటూరు,ఏప్రిల్26:** చంద్రబాబు ఏడాది కాలం పాలనలో ఇచ్చిన ఒక్క హావిరీ నెరవేర్చలేదని సీఎం చంద్రబాబు నాయుడపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన.. ఏవిరీ చేయకపోయినా చంద్రబాబును హీరోలా చూస్తున్నారు.. అసలు చంద్రబాబు హీరో కాదు.. విలన్.. గతంలోనూ విలన్ లాగే వ్యవహరించారని హాట్ కామెంట్లు చేశారు.. సోషల్ విరీడియా సైకోల తోక కత్తిరిస్తానని అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. సోషల్ విరీడియాలో అనుచిత పోస్టులు పెట్టేవారి కోరలు పీకేస్తామన్నారు. పీడీ యాక్ట పెట్టి తాటతీస్తామన్నారు.. చంద్రబాబు అసభ్యకర మైన పోస్టులు పెట్టే వారిని ప్రోత్సహిస్తూనే ఉన్నారని.. కానీ, వైసీపీ సోషల్ విరీడియా కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు.. జగన్ వెరీహన్ రెడ్డి ఆయన కుటు-ంబ సభ్యులపై చాలా దారుణమైన పోస్టులు... వ్యాఖ్యలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు అంబటి.. చేబ్రోలు కిరణ్ ను పెంచిపోషించింది

చంద్రబాబు కాదా.. చేబ్రోలు కిరణ్ ఎంతో మందిపై చాలా దారుణంగా మాట్లాడాడు. చేబ్రోలు కిరణ్ ను అరెస్ట్ చేసి.. వదిలేశారు.. చేబ్రోలు కిరణ్ విడుదలైనంత తొందరగా సోషల్ విరీడియా కేసులో అరెస్ట్ అయిన వారెవరూ విడుదల కాలేదు.. వైసీపీ నుంచి ఎవరు అరెస్ట్ అయినా వారిని పిటిషన్ వేసి కస్టడీకి తీసుకుంటు-న్నారు.. కానీ, చేబ్రోలు కిరణ్ ను మాత్రం పోలీస్ కస్టడీకి తీసుకోలేదు అని ఫైర్ అయ్యారు.. చంద్రబాబు పెంచి పోషించాడు కాబట్టే చేబ్రోలు కిరణ్ కేసులో 24 గంటల్లో విచారణ పూర్తయిపోయింది.. చంద్రబాబు చేయించిన ఏ అరెస్ట్ లోనూ ఇంత త్వరగా విచారణ పూర్తికాలేదు.. చంద్రబాబు డైరెక్షన్ లో కొన్ని వందల మంది ఐ-టిడిపిలో పనిచేస్తున్నారు.. ఎవరిని ఎక్కువ బూతులు తిడితే వారిని అంత పోషిస్తామని చెబుతున్నారు.. చంద్రబాబు మాటలన్నీ దొంగమాటలు అని దుయ్యబట్టారు. స్వాతి రెడ్డి అనే సోషల్ విరీడియా కార్యకర్త పేరు స్వాతి చౌదరి .. జగన్ వెరీహన్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేయించేది చంద్రబాబు, లోకేష్ అని ఆరోపించారు.. టిడిపిని మేం ప్రశ్నిస్తే వాళ్లకంటే ముందు సీమ రాజా అనేవాడు స్పందిస్తాడు. వైసీపీ కండువా వేసుకుని టీ-డీపీ తరపున మమ్మల్ని తిడతాడు.



సీమరాజాపై ఒకసారి కేసుపెట్టా.. మళ్లీ పెడతా అని హెచ్చరించారు. కిరాక ఆర్పీ.. రోజూ జగన్ వెరీహన్ రెడ్డిని.. నన్ను.. రోజాను తిడతాడు.. చంద్రబాబుతో ఫోటోలు దిగుతాడు. వ్యక్తిత్వ హననం చేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టి విద్య అని విమర్శించారు.. ఎన్టీఆర్ తో మొదలుపెట్టి ఇప్పటికీ ఎదుటి వారి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూనే ఉన్నాడు.. వ్యక్తిత్వ హననం చేసి చంద్రబాబు పైశాచికానందం పొందుతున్నాడు. సోషల్ విరీడియాలో వారిని పెంచి పోషించేది వారికి డబ్బులిచ్చేది చంద్రబాబే.. సోషల్ విరీడియాలో పనిచేస్తే పేమెంట్ ఇస్తానని చెప్పింది చంద్రబాబు.. ఎవరు బాగా తిడితే వారికి ఎక్కువ పేమెంట్ ఇస్తామని సాక్షాత్తూ చంద్రబాబే చెప్పారని.. యూ ట్యూబ్ లలో సైతం ఎంతో దుర్మార్గంగా.. దారుణమైన పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మార్ఫింగ్ చేసిన పోస్టులు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు.. చేబ్రోలు కిరణ్ వంటి వారిని పెంచి ప్రోత్సహిస్తూ.. మహిళలను ఏదైనా అంటే సహించేది లేదని బిల్డప్ ఇస్తున్నారని మండిపడ్డారు అంబటి రాంబాబు.. చంద్రబాబుని వెరీసేది సీమరాజా, కిరాక ఆర్పీ వంటి వారే.. ఇంత నీచమైన స్థితికి టిడిపి దిగజారిపోవడం బాధాకరం.. ఐ-టిడిపి ద్వారా జరుగుతున్న నీచమైన ప్రచారాలకు చంద్రబాబు చెక పెట్టాలి.. ఏ ఒక్కరినీ వదలం అందరి పైనా కేసులు పెడతాం అని హెచ్చరించారు.. ఇక, అనిత పేరుకే హెూంమంత్రి.. హెూంశాఖ గురించి ఆమెకు తెలియదు... హెూంశాఖను నడిపించేది లోకేష్ అని ఆరోపించారు.. మా ఫిర్యాదుల పై పోలీసులు కేసులు రిజిస్టర్ చేయకపోతే న్యాయపరంగా పోరాడుతాం అన్నారు.. సోషల్ విరీడియా వేదికగా జరుగుతున్న వికృతచేష్టల పై పోరాడుతామని ప్రకటించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

## అన్నమయ్య జిల్లాలో విషాదం.. చెరువులో మునిగి నలుగురి మృతి

**ములకలచెరువు:** అన్నమయ్య జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ములకలచెరువు మండలంలోని పెద్దచెరువులో మునిగి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈశ్వరమ్మ అనే మహిళ బట్టలు ఉతికేందుకు చెరువు వద్దకు పిల్లలతో కలిసి వెళ్లింది. కుమార్తె లావణ్య, కుమారుడు నందకిశోర్ ఆడుకుంటూ నీళ్లలోకి వెళ్లారు. వారిద్దరితోపాటు మరో చిన్నారి నందిత కూడా చెరువులో గల్లంతై మృతి చెందింది.

పిల్లల్ని కాపాడేందుకు వెళ్లిన ఈశ్వరమ్మ భర్త మల్లేశ్ కూడా ప్రాణాలు కోల్పోడు. ఘటనాస్థలికి చేరుకున్న స్థానికులు నలుగురి మృతదేహాలను బయటకు తీసుకొచ్చారు.

## వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

**కక్ష దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల**



పాలకొల్లు,ఏప్రిల్26: జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్టిల్లరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూ ముల దోపిడీపై జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మం డలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ- మరెక్కడా జరగలేదు. తెలంగాణలో ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

## పర్యాటక రంగానికి ఊతం

**బార్ లైసెన్స్ ఫీజులు తగ్గింపు**

**అమరావతి,ఏప్రిల్26:** పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమి చ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బార్ లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించింది. ఏడాదికి బార్ల లైసెన్స్ ఫీజును రూ.5 లక్షలుగా నిర్ణయించింది. 3 స్టార్, ఆపైస్థాయి హెటళ్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీని రూ.66 లక్షల నుంచి రూ.25 లక్షలకు కుదించింది. నాన్ రిఫండబుల్ ఛార్జీని రూ.20 లక్షలుగా నిర్ణయించింది. ఫీజులు తగ్గించాలన్న హెటళ్ల అసోసియేషన్ విజ్ఞప్తి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్టార్ హెటళ్లకు ఉన్నటోటి బార్ లైసెన్స్‌లు జారీపై నియంత్రణ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్త్సైజ్-నజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో బార్ అసోసియేషన్ ఫుల్ ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పర్యాటక వ్యాపారం పెరుగుతుందని అన్నారు.

## హై అలర్ట్ జోన్లంటూ వదంతులు..

**ఏపీ డీజీపీ హెచ్చరిక**



**అమరావతి:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అత్యవసర భద్రతా సలహా పేరుతో సామా జిక మాధ్య మాల్లో తప్పుడు వా ర్తలు ప్రచారం చేయ డంపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గు ప్తా ఆగ్రహం వ్య క్తం చేశారు. కేంద్ర నిఘా సంస్థల హె చ్చరికల పేరుతో కొందరు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను హై-అలర్ట్ జోన్లుగా ప్రకటించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. హై అలర్ట్ జోన్ల గురించి భారత ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎలాంటి ప్రకటన చేయ లేదన్నారు. ఈ తరహా వార్తలను ఎవరూ నమ్మవద్దని.. వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాశ్మీర్‌లో శాంతి జీర్ణించుకోలేక పాక్ దాడుల వెనక ఉగ్ర కుట్రకు పాక్ హస్తం

**ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విశాఖపట్నం, ఏప్రిల్26:** ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో విరీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.. పహల్గామ్ లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుందని ఉగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకి



స్తాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు.. ఇక, సోషల్ విరీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సత్యకుమార్ యాదవ్.. అంతేకాదు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.. ఈ సమయంలో భారత్ ప్రజల ఐక్యతగా నిలబడాల్సిన సమయం ఇదే అంటూ పిలుపునిచ్చారు.. దేశ సమగ్రతకి కేంద్ర ప్రభుత్వం నిర్ణయమైనా ప్రజలకంటే ముందుకు వెళ్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..

# విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

**టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన**

**ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం**

**వెల్లడించిన కలెక్టర్ డా. లక్ష్మీశ**

**విజయవాడ,ఏప్రిల్26 :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, విన్నూత్న ఆలోచనలతో నూతన ఒరవడికి జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10వ వరకూ నిర్ణయం తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీ నిర్వహణపై శని వారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన కార్యరూపం దాల్చిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్ లైన్‌లను సూచించాలని, ఔత్సాహికులు నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటి వరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్ లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెంచి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరి తేదీగా నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజ



యవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అంద జేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక

(మొదటిపేజీ తరువాయి) కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా వీరీ దగ్గరకే వచ్చా.. వీరీ సమస్యలు తెలుసుకున్నాం. వీరీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరచాలన్నారు. గతంలో నేతలు వచ్చి చెట్లు- నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేదని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తు చేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో అత్యుత్తమ మత్స్య సంపదలో ఏపీ నంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు- చేశామని అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎర్నల్లో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికంగానే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హావిరీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెను కబడిన జిల్లా అయినా విని విని విని బాధపడటం వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి.



సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయిది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి. సహకారం అంది స్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నా యుడు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అంది చనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించ నున్నారు. ఈ పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
BAJAJ FINSERV
రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035, కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమాన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... విజయవాడ- 520010.అధీకృత అధికారి వివరాలు: పేరు: యెండూరి కుమార్, ఈమెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in మొబైల్ నెం. +91 7799468198.

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") కింద స్థిరాస్తుల అమ్మకం
ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. శ్రీ సూర్య సీ ఫుడ్స్ ... 4. ... ఇమెయిల్: suryaseafoods@gmail.com. |
| రుణ ఖాతా నెంబర్ | P409PBS4601845 |
| సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | నోటీసు తేదీ 08.04.2024 డిమాండ్ మొత్తం రూ. 27,04,381/- |
| 26.04.2025 నాటికి బకాయి మొత్తం | 26.04.2025 నాటికి రూ.28,76,361.43/- |
| స్థిరాస్తి వివరణ | ఆంధ్రప్రదేశ్ 521324లోని ... |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.26,82,400/- |
| బయానా | రూ.2,68,240/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 30/05/2025న ఉ. 11:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 29/05/2025 |
| బిడ్ పెంపుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన బాకీలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 28/04/2025 నుండి 29/05/2025 వరకు పని దినాలలో ఉ. 9.30 గం.ల నుండి సా. 5 గం.ల వరకు |

https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices
తేదీ: 26.04.2025
ప్రదేశం:- పూణే
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
అధీకృత అధికారి

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179, యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
డిమాండ్ నోటీసు

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఏఎన్ | తనఖాపెట్టిన ఆస్తి వివరణ | ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసు మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ... NHL00360027177/కడప | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 516175, ... | 09-04-2025 | 12-04-2025 & Rs.527554/- |

తేది: 27/04/2025, ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఘనంగా మేడే వేడుకల నిర్వహణ

**కడప,ఏప్రిల్26 :** జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసుల రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలు విభజించాలని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ- సభ్యులు గోపి, పవన్, కొండయ్య పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు..

**హత్య అని తాము నమ్ముతున్నాం**

**రీపోస్ట్ మార్టమ్ కోసం పిల్ దాఖలు: హర్షకుమార్**

**రాజమండ్రి, ఏప్రిల్26 :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఇంకా అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి.. అది రోడ్డు ప్రమాదంగా తేల్చిన పోలీసులు.. దానికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా బయటపెట్టారు.. అయితే, పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అనే అనుమానాలు ఉన్నాయని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు.. అసలు మృతదేహాన్ని ఘటనా స్థలం వద్దకు వెళ్లి చూడకుండా చేశారన్నారు.. రీపోస్ట్ మార్టం కోసం హైకోర్టులో పిల్ వేశానని హర్ష కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నేను వేసిన పిల్ కు సహకరించాలని రాజమండ్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హర్ష కుమార్ కోరారు. మరోవైపు, సీబీఐ విచారణ చేసినా పాస్టర్ ప్రవీణ్ కేసులో న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు హర్షకుమార్.. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు, విశాఖ పోర్టులో డ్రగ్స్ కేసులను సీబీఐ ఏవిరీ తేల్చలేదని గుర్తు చేశారు. అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తున్నానని అన్నారు. వచ్చే నెల 24న పాస్టర్ ప్రవీణ్ ఘటనా స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు- హర్ష కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు విధించినా సభ పెట్టి తీరుతామని అన్నారు. బహిరంగ సభకు కేఏ పాల్ ను ఆహ్వానిస్తామని అన్నారు.. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని నమ్మేవాళ్లు వచ్చేనెల 24న బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక, సీఎంగా ఉన్న చంద్రబాబు వివాదంగా సంబంధించడం తప్పు, క్రైస్తవుల కు ఓపెన్ ఛాలెంజ్, ఈ సీఎం చంద్రబాబును క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.. 'నన్ను అరెస్టు చేసి పోలీసులు 5 గంటల పాటు- కారులో తిప్పడం వల్లే అనుమానాలు బలపడ్డాయి.. ఆపై ఈ రోజు చంద్రబాబు ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఏంటి?.. అని ప్రశ్నించారు.. ఈ తరహా వ్యాఖ్యలను చంద్రబాబు వెనక్కి తీసుకోవాలన్నారు.. చంద్రబాబును ఆవేశంతో విమర్శించారు అంటూ రెండు రోజుల క్రితం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ఈ రోజు వీరీడియా సాక్షిగా సీఎం చంద్రబాబుకు క్షమాపణలు చెప్పారు.

# తన దేశ పౌరులపై యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదు

- దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికం
- కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శన ర్యాలీ




**ఖమ్మం, ఏప్రిల్ 26( నినాదం న్యూస్ ):** తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని, దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం శాంతి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మధ్య భారత దేశంలోని దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' ను వెంటనే ఆపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న మారణహోమాన్ని, దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. గత నాలుగు రోజులుగా కర్రిగుట్టలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఆపరేషన్ను వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం మన్నారు. తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సి నటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామికం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, డివిజన్ కార్యదర్శి విక్రమ్, ఎర్ర శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, పోటు కళావతి, శివరామకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, సర్దార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలంగాణ పీపుల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు బాబురావు, తాళ్లూరు వేణు, రాష్ట్ర నాయకులు విజయ్, సామాజిక ఉద్యమకారులు అరవపల్లి విద్యాసాగర్, గుంతేటి వీరభద్రం, పేల్లూరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు అజిత్ పాషా, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, దాసరి శ్రీను, దశరథ చావ రమేష్, రవి, సుభాను, కళ్యాణం వెంకటేశ్వరరావు, పరకాల లక్ష్మి, గాంధీ, మోహన్ రావు, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్,పాషా పాల్గొన్నారు.

# ఘనంగా మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే

### హాజరైన మాజీ మంత్రి పువ్వాడ




**ఖమ్మం, ఏప్రిల్ 26( నినాదం న్యూస్):** మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే ఈరోజు మమత క్యాంపస్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి ,పువ్వాడ నాగేశ్వరరావు హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తునందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్,జయశ్రీ కుమారుడు నరేన్ రాజ్ ఈరోజు గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు 190 మంది దంత విద్యార్థులు 100 మంది నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్,నరేన్ రాజ్, ప్రిన్సిపాల్స్ అనురాధ, వెంకటేశ్వర రావు,కృష్ణ వైష్ణవి పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ టాలెంట్ కో ఆర్డినేటర్‌గా గోపాలకృష్ణ నియామకం



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ గుర్తింపు పొంది, తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభావంతులైన వారి ప్రతిభను గుర్తించి వెలుగులోకి తెస్తున్న సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి నిజామాబాద్ జిల్లా కో ఆర్డినేటర్‌గా రాఘవాపురం గోపాలకృష్ణ ను నియమించారు. గోపాలకృష్ణ కంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, దేశంలో ఇస్తున్న లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో సమానమని తెలిపారు. జిల్లాలో కూడా ఈ అవార్డుకు అర్హత గల వారిని గుర్తించి ఐకాన్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# ఘనంగా కల్యాణ మహోత్సవం



**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 26, (నినాదం న్యూస్):** కీసర మండలం, చీర్యాలలో లక్ష్మి నర్సింహా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఘట్కేసర్ మున్సిపాల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ లిముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ చిర్యాల ఆలయ ఛైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ ఆహ్వాన మేరకు స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నామని తెలిపారు. ఈ కార్యాలయంలో రాంపల్లి కౌన్సిలర్ నరేష్ గౌడ్, నాయకులు గోదా గణేష్ యాదవ్, కొమ్మిడి విక్రమ్ రెడ్డి, రాము గౌడ్, మెడికల్ శంకర్, రమేష్ యాదవ్, సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యమాలు

### - సిఐటియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు చేస్తున్నామని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి పల్లి దేవదర్ అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను కార్మికులు పండుగగా జరుపుకోవాలని అన్నారు మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా అనేక జీవోలు తీసుకొస్తున్నారని వాటి పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చింపడం లాంటి చిల్లర పనులు మానుకోవాలి

### జంట సర్కిల్ ఉప కమిషనర్లకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంబురాలకు సిద్ధమవుతుంటే, కాంగ్రెస్ నాయకులు, వారి మోచేతి నీళ్లు తాగే కొందరు అధికారులు ఫ్లెక్సీలను చింపే చిల్లర పనులు మానుకోవాలని ఫిర్యాదు చేశారు. కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుల మాటలు విని అత్యుత్సాహం చూపించి ఫ్లెక్సీలు చింపివేయడం, తొలగించడం లాంటి పనులను చేస్తూ బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే ఉద్యోగులపై రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తూ రజతోత్సవ వేడుకలను భంగపరచామని శునకానందం పొందవచ్చు గాని, తెలంగాణ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పై ఉన్న ప్రేమ, మా ఆ పార్టీపై ఉన్న అభిమానం, నమ్మకాన్ని తగ్గించలేరని పేర్కొన్నారు. తెలంగాణ బంగారు భవిష్యత్తుకు బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అర్ధరాత్రి సమయంలో డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసి విభాగాల సిబ్బంది చింపివేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తా లో ధర్నా నిర్వహించారు. అనంతరం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ లకు చెందిన ఉప కమిషనర్లను కలిసి అర్ధరాత్రి వేళలో ఫ్లెక్సీలను చింపిన ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్ర శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధు సూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ పూజారిగా జితేందర్ పంతులను తొలగించిన కమిటీ సభ్యులు



**జవహర్ నగర్ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** బాలాజీ నగర్ లోని పాతబస్తీ మార్కెట్ యార్డులో ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి దేవాలయ పూజారిగా కొనసాగుతున్న శర్మ జితేందర్ పంతులను తొలగించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు తెలిపారు. ఈ మేరకు శనివారం దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలయ వ్యవస్థాపకులు కారింగుల శంకర్ గౌడ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా దేవాలయ అభివృద్ధికి కమిటీలను నియమించుకోవాలని అభివృద్ధి చేస్తుండగా గుడి పూజారిగా కొనసాగుతున్న శర్మ జితేందర్ పంతులు సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ గుడి పెద్దలకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా పనులు చేస్తూ ఒంటెద్దులతో పో కడలతో కుట్రలు పన్నుతున్నట్లు గుర్తించామన్నారు. అతని ఆగడాలను నియంత్రించడానికి గాను కమిటీ నిర్ణయం మేరకు పూజారిగా తొలగించినట్లు తెలిపారు. ఇకపై ఆంజనేయస్వామి దేవాలయానికి శర్మ జితేందర్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

- సంస్థ మనుగడను మరింత పెంచాలి
- కూకట్పల్లి డివిజన్ మేనేజర్ అపర్ణ కళ్యాణి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్ ):** తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సంస్థ మనుగడను మరింత పెంచాలని కుకట్పల్లి డివిజన్ మేనేజర్ అపర్ణ కళ్యాణి ఆర్టీసీ ఉద్యోగులకు తెలిపారు. శనివారం జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కే అంజనేయులు ఏర్పాటు చేసిన ప్రగతి చక్రం పురస్కారాల అందజేత కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డివిజన్ మేనేజర్ అపర్ణ కళ్యాణి మాట్లాడుతూ ప్రయాణికులే ఆర్టీసీ సంస్థకు దేవుళ్ళుగా భావించాలని వారి ఆదరణతోనే ఆర్టీసీ మరింత అభివృద్ధి దిశలోకి ప్రయాణించుటకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి ఆదరణ పొందడంతో పాటు ఆర్టీసీ సంస్థ అభివృద్ధిని మరింత పెంచాలని ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ఉద్యోగులకు సూచించారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే సమయంలో ప్రతి స్టేజీ వద్ద బస్సులను విధిగా ఆపుతూ ప్రయాణికులను సురక్షితంగా దింపి, అక్కడ ఉన్న ప్రయాణికులకు ఆ బస్సు ఎక్కడి నుండి ఎక్కడి వరకు వెళుతుందో అవగాహన కల్పిస్తూ ప్రయాణికులను బస్సుల్లో ఎక్కించుకోవాలని సూచించారు. ప్రతినిత్యం విధులు నిర్వహిస్తున్న డ్రైవర్, కండక్టర్లు ఆర్టీసీ సంస్థ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతోపాటు వారికి అప్పగించిన టార్గెట్ ను పూర్తి చేసుకునేలా విజ్ఞతతో విధులు నిర్వర్తించాలన్నారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగి డిపో అభ్యున్నతి కోసం సమన్వయంతో, సంయమ నంతో వ్యవహరించి డిపో అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె వివరించారు. విధుల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సోదరులకు ప్రగతి చక్రం పురస్కారాల అందజేతలో భాగంగా శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలను డివిజనల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి అందజేసి వారిని ప్రోత్సహించారు. మిగిలిన డ్రైవర్, కండక్టర్లు ప్రగతి చక్రం పురస్కారాలకు ఎంపిక కావడానికి పోటీ పడాలని, అప్పుడే వారికి గుర్తింపుతో పాటు ఆయా డిపోలు అభివృద్ధి పథంలో పయనించుటకు ఎంతగానో దోహదపడతాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో గ్యారేజ్, ట్రాఫిక్ సూపర్వైజర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి



**చింతపల్లి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్ ):** మండల కేంద్రంలో ఒక బాలుడు అనుమానాస్పద స్థితిలో నీటి సంపులో పడి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన గండికోట సరస్వతి గండికోట మురళీలు గత కొంతకాలంగా మండల కేంద్రంలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే సరస్వతి కూలి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన కుమారుడైన గండికోట సతీష్ (6) కనిపిం చకపోవడంతో చుట్టుపక్కల వారిని తన కుమారుడు కోసం అడగగా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆమెకు అనుమానం వచ్చి నీళ్ల సంపులో చూడగా ఆమె కుమారుడైన గండికోట సతీష్ నీళ్లలో పడి ఉండగా వెంటనే ఆ విషయాన్ని తన భర్త మురళికి, ఆమె అత్త అంజమ్మలకు చెప్పి వాళ్లతో కలిసి దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా, డ్యూటీలో ఉన్న డాక్టర్ ఆమె కుమారుడైన సతీష్ చనిపోయినాడని తెలిపినాడు. ఆమె కుమారుడి మరణానికి మండలంలోని కిష్టరాయని పల్లి గ్రామానికి చెందిన ఆమె అత్త గండికోట అంజమ్మ, గోగుల జగన్, గోగుల స్వామి,మరిది గండికోట శ్రీను, ఆమె భర్త మురళి పైన అనుమానం ఉన్నదని తెలిపింది. ఇది అనుమానాస్పద మృతిగా ఉన్నదని, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అమరుల స్ఫూర్తితో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుందాం




**చేవెళ్ల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** అమరవీరుల స్ఫూర్తితో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై కార్మికులతో కలిసి మేడే గోడ పత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం పోరాటం చేసి సాధించుకున్న రోజునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మేడేగా జరుపుకుంటామని అమరుల స్ఫూర్తితో ఏర్పడిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని కార్మికులం దరూ కలిసి వాడవాడల పారిశ్రామిక ప్రాంతాలలో లేబర్ అడ్డాల దగ్గర ఘనంగా కార్మికుల పండగ జరుపుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పనిదినాలు కొన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతుందని పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాదరాస్తుందని పెట్టుబడి వర్గానికి బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడలుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు .

భవిష్యత్తులో కార్మికులు అందరూ కలిసికట్టుగా ఉండి హక్కుల సాధనకై పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బి ఓ సి జిల్లా కార్యవర్గ సభ్యులు జై శ్రీనివాస్ రామచందర కార్మికులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కోసం కొత్త న్యాయస్థానాలు

### హైకోర్టు న్యాయమూర్తి అభినంద్ కుమార్ షావిలి

### కుషాయిగూడలో 2వ అదనపు జిల్లా కోర్టు ప్రారంభం





**కాప్రా ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కక్షిదారులకు సత్వర న్యాయం జరగాలంటే మరిన్ని కొత్త న్యాయస్థానాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయమూర్తి అభినంద్ కుమార్ షావిలి పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలోని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టులో 2వ అదనపు జిల్లా కోర్టును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. కోర్టులో విచారణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయితే... కక్షిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. అందుకోసం యుద్ధ ప్రతిపాదికన కొత్త న్యాస్థానాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మల్కాజ్గిరి నేరేడ్మెట్ లో కొత్తగా నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి జస్టిస్ అభినంద్ కుమార్ షావిలికి పుష్పగుచ్చాలు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ ఎన్ శ్రీదేవి, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి రఘునాథ్ రెడ్డి, న్యాయమూర్తులు , కార్యదర్శి బాపిరెడ్డి, మాజీ అధ్యక్షులు రవికాంత్, సుధీర్, ఎల్లా మోహన్, యాట భాస్కర్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ వేడుకలకు భారీగా తరలిరావాలి

### మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రజతోత్సవ వేడుకల సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల విలేకరుల సమావేశంలో రజతోత్సవ సభను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రజతోత్సవ సభ కుంభమేళను తలపించేలా ఉందని అన్నారు. దేశం మొత్తం తెలంగాణలో నిర్వహించే రజతోత్సవ వేడుకను చూసేందుకు తహతహలాడుతున్నారని తెలిపారు. తెలంగాణలోని రాష్ట్ర ప్రజలు రజతోత్సవ వేడుకకు స్వచ్ఛందంగా వచ్చేందుకు తండోపతండాలుగా తరలి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాణాలను లెక్కచేయకుండా తెలంగాణను తీసుకువచ్చారని తెలిపారు. ఉద్యమం నుంచి వెనక్కి వస్తే రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పిన మాట గుర్తు చేశారు. దేశంలో తెలంగాణను 29వ రాష్ట్రంగా తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కోసం పనిచేసిన పార్టీగా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగింది. కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్,రైతుబంధు,రైతు బీమా,దళిత బంధు, బీసీ బందు,24 గంటల విద్యుత్ అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. కరోనా విపత్తు వల్ల సంక్షోభం ఏర్పడిన పెన్షన్లు ఆగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రజతోత్సవ వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మరియు కార్యకర్తలు గులాబీ టీ షర్టు వేసుకొని హంగామా చేశారు. డీజే పాటలు పెట్టుకుని డాన్సులు వేశారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కార్యకర్తలతో స్టెప్పులు వేశారు. సారే రావాలి మళ్లీ కెసిఆర్ రావాలి అంటూ పాటలతో కేకలతో అదరగొట్టారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతూ కిరణ్ , దాదన్న గారి విఠల్ రావు ,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్,రవి చందర్,సత్య ప్రకాష్, దండు శేఖర్,మురళి, సాయిలు,నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్, మతీన్, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త ఆధ్వర్యంలో భారీగా చేరికలు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 35వ డివిజన్ సంబంధించిన నరేష్ ఆధ్వర్యంలో వందమంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరినట్లు తెలిపారు.

# తెలంగాణలో కేసీఆర్ ప్రస్థానం ఒక చారిత్రాత్మక ఘట్టం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ లో కేసీఆర్ ప్రస్థానం ఒక చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 27న వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభతో రాజకీయ పెనుమార్పులకు నాంది పలుకుతుందని చెప్పారు. రజతోత్సవ సభకు హాజరవుతున్న ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 18నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వెలిబుచ్చుతున్నారని, కాంగ్రెస్ తిరోగమన చర్యల వల్ల అభివృద్ధి వెనకపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని, వారి దిశ నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారతదేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు

# ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ సిఇసి ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు గాను 484 మార్కులు సాధించిన వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన షేక్ నిషాద్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం తన నివాస గృహంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, షేక్ జహంగీర్, మంద రాము, తోట శ్రీను ఉన్నారు

# శ్రీశైలం సోరంగంలో సహాయక చర్యలు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపాటు

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** శ్రీశైలం సొరంగంలో సహాయక చర్యలు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరుగురు కార్మికుల మృతదేహాలను బయటకు తీయకుండానే మూడు నెలలు సహాయక చర్యలు నిలిపేయడం దారుణమని అన్నారు. అవగాహన, సమీక్ష లేకుండా హడావుడిగా పనులు మొదలుపెట్టి ఎనిమిది మంది ప్రాణాలను బలిగొన్నారని, కేవలం ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి 63 రోజుల తర్వాత మిగిలిన వారిని వదిలేసి చేతులెత్తేశారని విమర్శించారు. హెలికాప్టర్ లో తిరిగి, చేపలకూరలు తిని హంగామా చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి అధికారికంగా ఎందుకు ఈ ప్రమాదం విషయంలో ప్రకటన చేయడం లేదు ? మరణించిన కుటుంబాలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. మరణించిన వారి కుటుంబాలకు వారి మృతదేహాలను అప్పగించకుండా కనీసం చివరి చూపుకు కూడా నోచుకోని దయనీయ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. శ్రీశైలం సొరంగం ప్రమాదం సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల, స్థానికులు వివరాల ప్రకారం వాయిల సింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి (45)అను వ్యక్తి తప్పిపోయిన తమ గేదెలను వెతుక్కుంటూ శుక్రవారం ఉదయం సమయంలో గ్రామంలోని ఉర చెరువు వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఈత రాకపోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి వరకు అన్నిచోట్ల వెతికారు. ఏక్కడ ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం ఉదయం గ్రామంలోని కొంతమంది చెరువు వద్దకు వెళ్ళిన యువకులు నీటిలో మృతదేహం తెలియాడుతూ ఉండడం గమనించి గ్రామంలోని పెద్దలకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు నీటిలో ఉన్నటువంటి మృతదేహం రామ్మూర్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# గుణాత్మకమైన ఆరోగ్య సేవలు.. ప్రజలకు అందించాలి

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీంద్రనాయక్





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ప్రజలకు గుణాత్మకమైన ఆరోగ్య సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా కొత్తకోట, మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఆరోగ్య సేవల అమలు తీరు, సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, మాతృ శిశు ఆరోగ్య సేవలు, టీకా కార్యక్రమాలు నిర్వహణ, జనన, మరణ నమోదుల నిర్వహణ, ఔషధాల నిల్వలపై ఆయన ఆరాతీశారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి నిష్టతో పని చేయాలని కోరారు. ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాలను చేరుకునేలా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఝాన్సీ, రియా, మంజుల, పరిమళ, జిల్లా డాటా మేనేజర్లు వెంకటకృష్ణారెడ్డి, గిరిజ, జిల్లా ప్రోగ్రాం అధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను గుర్తించాలి

- వరంగల్ కలెక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరం, బల్దియా పరిధి 18 డివిజన్ క్రిస్టియన్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హులేనా కదా అన్న విషయాన్ని భౌతికంగా పరిశీలించి, డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సమర్ధంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి అత్యంత జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికావాలన్నారు.

భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని, గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోజనం చేకూర్చేలా భూ భారతి చట్టం

- కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కన్నాయి గూడెం మండల కేంద్రంలోని రైతువేదికలో భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పిల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సదస్సులో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ అనిత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలకు పరిష్కారం






- కలెక్టర్ రాహుల్‌శర్మ

**మహాముత్తారం/మల్హర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం మల్హార్ మండలం కొయ్యూరు రైతువేదిక, మహాముత్తారం మండలం బోర్ల గూడెం రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని చట్టం ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్‌లు రవికుమార్, అనిల్, మండల ప్రత్యేక అధికారి వేముకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో దేశంలోనే రోల్‌మోడల్‌గా తెలంగాణ

- రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చేందుకు సన్నద్ధం
- సభకు హాజరుకావాలని బొట్టు పెట్టి ఆహ్వానించిన బీఆర్ఎస్ మహిళలు




**కోదాడ, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పది సంవత్సరాల కాలంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచిందని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు శనివారం ఆయన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా రుణమాఫీ తదితర పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.. నాడు అధికార పార్టీగా రాష్ట్రాన్ని పదేండ్ల పాటు సుభిక్షంగా, పాలించి, నేడు ప్రతిపక్ష పార్టీగా 16 నెలలుగా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసంఅధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే , శ్వాసగా కేసీఆర్ నాయకత్వాన రజతోత్సవం జరుపుకొంటున్న వేళ చరిత్రాత్మకమైన భారీ బహిరంగసభకు భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు, 16 నెలల కాలంలో రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి మంత్రులతో సహా నేతలందరూ రాష్ట్రాన్ని ఎక్కడికక్కడికి దోచుకుంటున్నారని ఈ ప్రజా కంటక పాలనపై ఉద్యమనేత కేసిఆర్ సభలో ఏం దిశా నిర్దేశం ఇస్తారో తెలుసుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.... రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా వరంగల్ లో జరగనున్న రజోత్సవ సభకు తరలివచ్చేందుకు సన్నద్ధమవుతున్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా కంటక కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు విరక్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో బొంకిన కల్లబొల్లి హామీలను నమ్మి, గెలిపించామని ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇప్పుడు టిఆర్ఎస్ ను ఎప్పుడూ అధికారంలోకి తీసుకురావాలా అని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు..... ఇంత తక్కువ కాలంలో ఛీత్కరించబడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.. నియోజకవర్గ నుంచి మూడు వేల మంది పార్టీ శ్రేణులు ఓరుగల్లు సభకు తరలి వెళ్తారు అన్నారు కాగా తొలుత మాజీ కౌన్సిలర్ మేదర లలితతో పాటు పలువురు మహిళలు సభకు హాజరు కావాలని పట్టణంలోని మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, అరె లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు నయీమ్ అల్వాల వెంకట్, మేదర లలిత, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, సుంకర అభి నాయుడు, సంగిశెట్టి గోపాల్, ఉపేందర్ గౌడ్, తాజ్, ఉపేందర్ యాదవ్, తుపాకుల భాస్కర్, బొజ్జ గోపి, కాసాని మల్లయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్




**మహాదేవపూర్ ఏప్రిల్ 26 ( నినాదం న్యూస్):** ఈనెల 28 సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన శాసలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ లు పాల్గొని భూభారతి ఆర్ ఓ ఆర్ కొత్త చట్టం పై అవగాహన కల్పిస్తారని మండలంలోని రైతులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పని గంటల పెంపునకు వ్యతిరేకంగా పోరాడాలి



**నర్సంపేట, ఏప్రిల్ 26(నినాదం):** పని గంటల పెంపుకు వ్యతిరేకంగా పోరాడాలని ఏ ఐ ఎఫ్ టీ యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు. నర్సంపేట పట్టనంలో మెరుగు జనార్ధన్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి సర్కార్ కార్మికులు అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అను కూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజనులను, ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలన్నారు.దేశ సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీ లు, మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని మల్లేశం అన్నారు.ఈ కార్యక్రమంలో బాబు,సాంబయ్య,సూరయ్య,రమేష్, రణధీర్,కుమార్, స్వామి,కుమార్,వెంకన్న,నరేష్,చంద్రయ్య, రవికుమార్ పాల్గొన్నారు.


# వనపర్తిలోని మార్కెట్లను వెంటనే వినియోగంలోకి తేవాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతకోట లో ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్, పాత వ్యవసాయ మార్కెట్ లోని సమీకృత మార్కెట్లను వెంటనే వినియోగంలోకి తేవాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాతకోటలో ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాతకోటలో కూరగాయల మార్కెట్, పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో సమీకృత మార్కెట్ ను నిర్మించిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని వినియోగంలోకి తేలేదన్నారు. కోట్లు ఖర్చు పెట్టి భవనాలు, మార్కెట్లు కడుతున్న వినియోగంలోకి తేకపోవడంతో అవి శిథిలా వస్థకు చేరుతున్నాయని చెప్పారు. మళ్లీ కమిషన్ల కోసం బిల్డింగులు కడుతుంటారని దీనివల్ల ఎవరికి లాభమని ఆయన ప్రశ్నించారు. పాతకోట లోని కందకంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 14 వ ఫైనాన్స్ నిధులతో కట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉందని, దాన్ని వినియోగంలోకి తేవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారని చెప్పారు. పాత వ్యవసాయ మార్కెట్‌లో కట్టిన సమీకృత మార్కెట్ బిల్డింగ్ లో షాపుల కేటాయింపులకు టెండర్లు పిలిచి తక్కువ కిరా యిలకు ఇచ్చి వినియోగంలోకి తేవాలని ఆయన కోరారు. ఈ మార్కె ట్లను తక్షణమే కలెక్టర్, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్పందించి సమ స్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, సిపిఎం నాయకులు మార్టిన్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్ శివకుమార్, కృష్ణయ్య, శ్రీనివాసులు, సురేష్, రాముడు, భాష పాల్గొన్నారు.

# స్వేరోస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడిగా మహేందర్



**డోర్నకల్/దంతాలపల్లి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** స్వేరోస్ ఇంటర్నేషనల్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు మారపెల్లి మనోజ్ స్వేరో,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ శనిగరం శ్రీనివాస్ స్వేరో లు మాట్లాడుతూ స్వేరో ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచనతో అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే నినాదంతో ఈ యొక్క స్వేరోస్ ఇంటర్నేషనల్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా స్వేరోస్ ఇంటర్నేషనల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా బాషపంగు మహేందర్ స్వేరో, ఉపాధ్యక్షులుగా నెమ్మది రమేష్ స్వేరో,మంగళ పెల్లి త్యాగరాజు స్వేరో, ప్రధాన కార్యదర్శి చిర్రా సతీష్ గౌడ్ స్వేరో,అధికార ప్రతినిధి వేల్పుల నాగరాజు స్వేరో,కోశాధికారి పుల్లూరి ప్రశాంత్ స్వేరో,జాయింట్ సెక్రెటరీ దాసరి సతీష్ స్వేరో,బొల్లి కొండ రాజకుమార్ స్వేరో లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ స్వేరో మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పనిచేసి సైరో నెట్వర్క్ ని జ్ఞాన సమాజమే నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ నాయకులు వేల్పుల ఐలన్న స్వేరో, దర్శనాల ఉమేష్ స్వేరో, జింక లక్ష్మణ్ స్వేరో,ఇండ్ల వెంకటేశ్వర్లు స్వేరో, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా.. తెలంగాణ ప్రజల గుండె నిండా..

• ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** బి ఆర్ఎస్ జెండా యావత్ తెలంగాణ ప్రజల గుండె నిండ గా ఉందని కాంగ్రెస్ పై అనతి కాలంలోనే రైతులు చీదరించుకుంటున్నారని రైతులకు పెట్టుబడి దారి సాయం అందక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. వరంగల్ పరిధిలోని ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బి ఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉద్యమకారులు కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిట్టా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతిస్తున్నారని అది చూసి కాంగ్రెస్ బిజెపి నేతలకు వణుకు పుడుతుందని అన్నారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు ఇంత పెద్దఎత్తున సభను నిర్వహించలేదని బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని అన్నారు 6 గ్యారంటీలు అట్టగా విఫలమయ్యారని విమర్శించారు. వరంగల్ సభకు మేడ్చల్ లోని ఉద్యమకారుల బి ఆర్ఎస్ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం దేవుని అల్వాల్లో శుభ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ గా వించారు భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఆనంద్ బాగ్ (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని మాజీ శాసనసభ్యులు మైనం పల్లి హనుమంతరావు శనివారం దర్శించుకున్నారు.ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సాయి శంకర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వాజ్‌పేయి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నరేంద్రమోదీ

• రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** వాజ్‌పేయి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నరేంద్ర మోదీ పాలనలో దేశాభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని, ఆయన చేసిన ఎన్నో మంచి పనులు ఇప్పటికీ మన మధ్యలో ఉన్నాయని అందుకే ఆయనను రాజకీయ భీష్ముడు అని అభివర్ణిస్తారని రవికుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు శనివారం మియాపూర్ ఆల్విన్ కాలనీ శ్రీయ బ్యాంకిట్ హాల్ నందు కన్వీనర్ కేశవ రావు ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాజ్‌పేయి చేసిన సేవలను గుర్తు చేస్తూ నేటి తరానికి ఆయన చేసిన సేవలు అందరికీ తెలిసే విధంగా సెమినార్, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి కాలంలో ఆయనతోపాటు కలిసి పనిచేసిన సీనియర్ నాయకులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఆయనతో ఉన్న సంబంధాలను, ఆయన చేసిన గొప్ప గొప్ప సంస్కారాలను ఈ సభలో చర్చించారు. అతిథిగా వచ్చినటువంటి లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీకి తన చిన్నతనం నుండి పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ అంచలంచలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా ఎదిగారని గుర్తు చేశారు. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం ముగించుకుని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో చేరి పూర్తి స్థాయి సేవకుడుగా ప్రచారక్ అయ్యాడని తెలిపారు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి జైళ్ళకు వెళ్లిన వీరుడు అని గుర్తు చేశారు. వాజపేయి హయాంలో రహదారులు, రైల్వే లైన్లు, జల రవాణాలో దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులకు బీజం పడిందన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి పాలనలో అణు పరీక్షలు, టెలికాం రంగంలో సంస్కరణలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మద్దతుతో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూనే, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరావు, రామరాజు, మణిభూషణ్, అశోక్, వసంత్ యాదవ్, రమణయ్య రాధాకృష్ణ యాదవ్, నరసింహ చారి, వినయ, పద్మ, మహేష్ యాదవ్, జితేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రంగు కుర్తాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు కుర్తాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ ప్రవీణ్ ని అభినందిస్తూ, రేపటి చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, గుమ్మడి జంపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కలహాలొద్దు.. కలిసి ముందుకువెళ్దాం

• నీలం మధు ముదిరాజ్
• మత్స్యకార సంఘ నాయకులతో కలిసి వేం నరేందర్ రెడ్డిని కలిసిన
• కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మత్స్యకారులు సభ్యత్వాల విషయంలో కలహాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలు బీసీ డి నుంచి బీసీ ఎ మరియు రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక పరమైన విషయాలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ,వివిధ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి నీలం మధు కలిశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... మత్స్యకారులకు సభ్యత్వ నమోదు లో పలు సామాజిక వర్గాల మధ్య ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారు. కలహాలు లేకుండా కలిసి ముందుకు సాగితేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో మత్స్య సంపద పెరుగుదలకు లోటు లేదని ప్రతిఒక్కరు భేషజాలకు పోకుండా సమస్యను పరిష్కరించుకుందామన్నారు. జీవో ఎం ఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్తే సమస్య పరిష్కారానికి మార్గం సులువుతుందని అభిప్రాయపడ్డారు. సామాజిక వర్గాల మధ్య చిన్న చిన్న బేధాభిప్రాయాలతోనే సమస్య ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల సభ్యత్వంలో ఎదురవుతున్న ఇబ్బందుల వలన హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఫైవ్ మెన్ కమిటీ ముందు ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా తమ వాదనను వినిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులందరికీ న్యాయం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. త్వరలో మత్స్యకార సామాజిక వర్గాలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మన దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. మేము ముందుండి మన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగుతేనే రాజకీయ,ఆర్థిక అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సంయమనం పాటించి మన అందరి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డివిల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్,గొడుగు శ్రీను,సురేందర్,లక్ష్మణ్,యాదగిరి, శివ, సుంకరబోయిన మహేష్, సతీష్, అశోక్, మాణిక్యరావ్, నారబోయిన శ్రీనివాస్, రాములు, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజేతోనే..

• యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు.శనివారం నాడు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజ్ గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజ్, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ పాల్గొన్నారు.

**పలువురు టీయూడబ్ల్యూజేలో చేరిక**

టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజ్ గిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం నాడు 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, మండే సురేష్, విశాల్ యాదవ్, రెహ్మాన్, లవ కుమార్, సంగమేశ్వర్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

## అభివృద్ధి పనులు పదికాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలి



• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** రహదారులను పూర్తి నాణ్యతతో అభివృద్ధి చేయాలని, చేసిన అభివృద్ధి పనులు పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, అభివృద్ధి పనులలో రాజీ పడొద్దు అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, మసీదు బండ విలేజ్ లో రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 8 కోట్ల 6 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని అన్నారు. దానిలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, మసీదు బండ విలేజ్ లో రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. సిసి రోడ్లు పూర్తయితే కాలనీ వాసులకు ఉపశమనం లభించిందని, త్వరితగతిన పనులు పూర్తి చేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తా..


• ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రెండు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు. రూ 60 లక్షలతో బీటీ రోడ్డు కార్పెటింగ్, బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మనిక్ చంద్ వరకు. రూ 35 లక్షలతో, వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు. రూ 30 లక్షలతో, బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు. రూ 45 లక్షలతో గుల్ మోహర్ గార్డెన్స్ జి బ్లాక్ వద్ద బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులు. రూ 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు.. చెరువుల పునరుద్ధరణ ఎంతో కీలకం





• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆచారి కుంట చెరువును బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భూగర్భ జలాల నీటిమట్టం సమృద్ధిగా పెరిగినట్లయితే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి ఉండదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామని, రానున్న రోజుల్లో కూడా ఆచారి కుంట చెరువు అభివృద్ధికై మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా, మీ సేవకునిగా ఎన్ని నిధులైన కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం సాయి బృందావన్ ఎస్టేట్స్, వెంకట సాయి హోమ్స్, స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ వాసులు ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. అంతకముందు సాయి బృందావన్ ఎస్టేట్స్ వద్ద శ్రీ బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, సాయి బృందావన్ ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలి



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అన్ని రంగాల్లో సరైన వినియోగం జరిగే విధంగా రాష్ట్రస్థాయిలో దళిత అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష జరపాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ , అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను హైదరాబాదులో ఆయన కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులు సరియైన పద్ధతిలో వినియోగిస్తున్నారా లేదా అనే అంశాన్ని కమిషన్ పర్యవేక్షించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర కార్యక్రమాలకు దారిమళ్ళించినట్లు చర్చల్లో ఉంది.రాజ్యాంగపరమైన హక్కుగా ప్రతి దళిత వాడ , ప్రతి చెంచుగూడెం, ప్రతి లంబాడి తండా, ఆదివాసిగూడలకు మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధిత నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అంబేద్కర్ అభయ హస్తం పథకం మార్గదర్శకాల విడుదల ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ విడుదల హస్టళ్ళు,గురుకులాలలో కనీస సదుపాయాల కల్పన హైదరాబాదు పబ్లిక్ స్కూల్ లో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరం నొటిఫికేషన్ విడుదల,హస్టళ్ళ మూసివేత,పుస్తకాల పంపిణీ, వివిధ పద్ధతుల కింద పనిచేసిన పెండింగ్ బకాయిల విడుదల. బెస్ట్ అవలెబుల్ పథకం నిధల విడుదల ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు,బాధితులకు నష్టపరిహారం, పునరావాస కల్పన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన పిఏసి చైర్మన్




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని, ఉగ్రదాడి అమానుషం అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం జమ్మూకాశ్మీర్ పహల్గాంలో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ, ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని తెలియచేసారు. సామాన్యులను, మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలన్నారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు నివాళి



**నాచారం, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మేయర్, డిప్యూటీ మేయర్‌తో క్రోవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో పాల్గొని ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.

# రైతుల సంక్షేమం కోసమే 'భూభారతి'

- చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** రైతుల భూ సమస్యలు పరిష్కరించి.. వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక, కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి చట్టంలో సాదా బైనామా దరఖాస్తులు పరిష్కరించలేదని భూ భారతి చట్టంలో మాత్రం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు. ధరణిలో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు. భూమి సరిహద్దుల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓ వద్దకు అక్కడ సంతృప్తి చెందకుంటే కలెక్టర్.. భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన చట్టంలో ఆబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు.

ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూకమతానికి భూధార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహాణీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే



అధికారం కలెక్టర్‌కు మాత్రమే ఉండేదని. భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్‌లో 11వేల దరఖాస్తులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు. రైతు లెవరూ ఆందోళన చెందవద్దని అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా వ్యవహరిస్తుందని కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ధరణి కారణంగా చెప్పులు అరిగేలా తిరిగినా.. రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ధరణితో గత ప్రభుత్వంలో ఆన్ని నాయకులు వందల ఎకరాలు తమ పేరిట చేసుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్‌లో నాకు కూడా 20 గుంటలు తక్కువ ఉన్నట్లు నమోదు కావడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారు. రైతుల సమస్యను అధిగమించేందుకే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు వివరించారు.

ఈ చట్టంతో తహసీల్దార్, ఆర్డీవో వద్దనే సుమారు 80 శాతం భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ చట్టంపై అవగాహన పెంచుకొని తోటి వారికి వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాజు, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు



**కరీంనగర్, ఏప్రిల్ (నినాదం న్యూస్):** మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల తో సమావేశమై ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా చలో వరంగల్ పోస్టర్ ని ఆవిష్కరించి సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల సుగునాకర్, ఎనగందుల సుదర్శన్, రామంచ గోపాల్ రెడ్డి, సిరిశెట్టి రాజేందర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ క్యాంపు



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ క్యాంపును సందర్శించిన వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా‌వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించేటువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్‌లో నైపుణ్యం పొందాలని సూచించారు పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా వెల్గటూర్ బంద్ ప్రశాంతం



**వెల్గటూర్,ఏప్రిల్26(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం సమీపంలో హిందూ పర్యాటకులపై ఉగ్రవాద దాడిని నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. శనివారం ఉదయం నుండే మండల కేంద్రంలోని వ్యాపార,వాణిజ్య సంస్థలు,చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని తమ దుకాణాలను మూసివేసి సంఘీభావం ప్రకటించారు. అమాయకులైన పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకుని తుద ముట్టించడం హేయనియమైన చర్య అని నాయకులు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన ముష్కరులను తీవ్రంగా శిక్షించాలని హిందూ ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని,పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గొడుగుల వితరణ

**సత్తుపల్లి, ఏప్రియల్ 26 (నినాదం న్యూస్):** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని రోడ్డు పక్కన పేద దినసరి వ్యాపారస్తులకు 5 స్టాండ్ గొడుగులు అందించారు. వీరు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైకిల్ పై రోడ్డు పక్కన పళ్ళు అమ్ముకునే పేదవారు, ఎండలో ఇస్త్రీ బండి వేసుకునే వారు, యాక్సిడెంట్ అయ్యి పని చేసుకోలేని పరిస్థితిలో రోడ్డు పక్కన కొబ్బరిబండాలు అమ్ముకునే వ్యక్తికి, వ్యాపారస్తులు అయినప్పటికీ గొడుగు కొనుక్కోలేని పరిస్థితిలో ఎండాకాలం అవడం వల్ల ఎండకు ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితి గమనించి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఐదుగురికి స్టాండ్ గొడుగులు వితరణగా అందజేశారు. తమకు గొడుగులు లు అందజేసిన సుధారాణికి దినసరి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రూ.2లక్షల 50 వేల ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణానికి చెందిన బాధితురాలు హాజీరాబేగం కు శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హైదరాబాదులోని తన కార్యాలయంలో రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసిని అందజేశారు. అనారోగ్యంతో బాధపడే తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిపోవడంలేదని, హాజీరా బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వం తరఫున వారికి రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసిని మంజూరు చేయించారు. తమ ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదకి లయన్స్ క్లబ్ వారి చేయూత




**నేరేడుచర్ల ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వల్లూరి శ్రీనివాసరావు కూతురు పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన నిరుపేద పత్తిపాటి బాలస్వామికి నెలకు సరిపోను రూ.2500ల విలువైన బియ్యం, నిత్యవసర సరుకులు,కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ సేవే మార్గముగా విద్య,వైద్యానికి నిరుపేద కుటుం బాలకు సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉంటుందన్నారు. దాత వల్లూరి శ్రీనివాసరావు కుటుంబానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,బోనగిరి అంజయ్య,చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, కొప్పుల రంగారెడ్డి,కీత కనకయ్య,చిత్రం విశ్వనాథ్,బసవ కోటేశ్వరరావు, మూలగుండ్ల వెంకట్ రెడ్డి,చిలకరాజు శ్రీను, బండి బుద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా తరలి కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం

- ఎల్కతుర్తి సభకు గులాబీ శ్రేణులు ప్రభంజనమై కదలాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు



**జమ్మికుంట, ఏప్రిల్ 26.(నినాదం న్యూస్):** నేడు ఎలుకతుర్తిలో జరిగే బిఆర్ ఎస్ రజితోత్సవ సభకు వీణవంక మండలం నుండి వేలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, పాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి లు,మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభకు దాదాపు12లకు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి,బయలుదేరి 3:00 చేరుకోవాలని అన్నారు. ఈరోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున ఇప్పటికే నియోజకవర్గం నుంచి 50,000 నుండి 70,000 మంది సభకు తరలి వస్తారు. 10 -12లక్షల మందితో 1200 ఎకరాల్లో భారీ సభ జరగనుంది. సభకు వచ్చే వారి కోసం10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలం కూడా కేటాయించబడింది. దీనికంటే ముందు కెసిఆర్ 21 మే 2001 న కరీంనగర్ లో సింహగర్జన పేరుతో మొదటి సభ నిర్వహించింది. పార్టీ ఏర్పడిన 22 రోజులకే నిర్వహించిన సభ ద్వారా రాష్ట్రంలో రాజకీయాలకు పెను మార్పు లేపింది. అప్పటి సభకు జార౦ండ్ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ చీఫ్ గెస్ట్ హాజరయ్యారు. ప్రస్తుతం బిఆర్ఎస్ అంచెలంచెలుగా ఎదిగి10సం.లు రాష్ట్రాన్ని పాలించి బి ఆర్ ఎస్‌గా మారి నేటితో 25 వసంతాలు పూర్తి చేసుకోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా రోజుల తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు వస్తుండటంతో ఏం మాట్లాడతారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వోరెం భానుచందర్,టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్, మాజీ వార్డ్ మెంబర్ కృష్ణ చైతన్య, వోరెం మధు, రవీందర్, సుకాసి సురేష్ , నీల శ్రీకాంత్ , బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీచ సంస్కృతికి స్వస్తి పలకాలి.. విషపు ప్రచారాలు మానుకోవాలి

- ఆకాశ రామన్న ఉత్తరాల పై చర్యలు తీసుకోవాలి
- పోలీసులకు ఫిర్యాదు చేసిన సిరిమల్లె జయేందర్, రాజేంద్రప్రసాద్



**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** ఆకాశ రామన్న పేరుతో విషపు రాతలు రాస్తూ నీచ సంస్కృతికి తెరలేపిన వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసిన అయ్యప్ప స్వామి ఆలయ కార్యదర్శి సిరిమల్లె జయేందర్ ప్రముఖ వ్యాపారి ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్. గత నాలుగు రోజుల క్రితం ఆకాశ రామన్న పేరుతో ఒక కరపత్రాన్ని పోస్టు ద్వారా కొంత మంది పాత్రికేయులకు ప్రజలకు విషపు రాతలు రాసి దుష్ప్రచారానికి పాల్పడ్డ వ్యక్తులపై విచారణ చేపట్టాలని ముగ్గురు వ్యక్తులపై అనుమానాలు ఉన్నాయని వారిపై విచారణ జరిపి నిజా నిజాలు బయటపెట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శనివారం జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కూడా భారతీయుడు పేరుతో కరపత్రాలను పంపిస్తూ వ్యాపారస్తులను జర్నలిస్టులను కూడా ఇబ్బందులకు గురి చేసే విధంగా నీచపురాతలు రాసి విష సంస్కృతికి తెరలేపారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పవిత్రమైన అయ్యప్ప ఆలయం పై రాజకీయం చేస్తూ కొంతమంది కావాలని ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారానికి తరలింపుతున్నారని ఈ విష సంస్కృతికి నాంది పలకాలని వారు తెలిపారు. సమస్య ఉన్నప్పుడు కూర్చొని పరిష్కరించుకోవాలి తప్ప ఇలాంటి రాతలు రాసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తే సహించేది లేదని మేము కూడా విచారణ చేస్తున్నామని నిజాలు బయటపడితే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లు కరపత్రాలను సృష్టించి ప్రజలను భక్తులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తే నమ్మే స్థితిలో ఎవరు లేరని అయ్యప్ప స్వామి ఆలయ సొమ్ము తిన్నవారిని అయ్యప్ప స్వామి శిక్షిస్తాడని అనవసరంగా మాపై నిందలు మోపి విషపు రాతలు రాసిన వారిని త్వరలోనే గుర్తించి వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తామని వారు పేర్కొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు ప్రైవేటు టీచర్స్ లెక్చరర్ల నివాళి

- ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ
- దాడిని ఖండించిన టిపిటిఎల్ఏ సభ్యులు




**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసనగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ.. అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి,మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగాగ్ అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.. జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడితో భారత దేశం అంతాఒక్కసారిగాఉలిక్కిపడిం దన్నారు. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై పాశ వికంగా దాడి చేశారు. తీవ్ర దిగ్భ్రాంతికి లోన వుతు ఉగ్రదాడిలో మరణించిన వారికి సం తాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి పోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సతీష్, రాజేందర్, కార్యవర్గ సభ్యులుధనంజయ్,రాజేష్, రామాచారి, జగన్,రాజు,కిషన్, అంజి బాబు ,శ్రీనివాస్, స్వర్ణలత, రజిత, రోషిని, నిర్మల, దొర బాబు, ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి టిఆర్ఎస్ ఏంచేసిందో ప్రజలు నిలదీయండి


పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్




**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ పేరుతో ఆరోజు కోట్ల రూపాయలు దండుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సెంటిమెంట్ పేరుతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ సమాజంతో పాటు తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో రేపు జరగబోయే రజతో వేడుకగా ప్రజలారా నిలదీయండి, అబద్ధపు హామీలతో కల్లిబొల్లి మాటలతో తుపాకి రాముని మాటలతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కేవలం దాచుకో దోచుకో అనే సిద్ధాంతాన్ని అమలు చేసింది తప్ప ఎక్కడ కూడా ప్రజలకు చేసింది ఏమీ లేదని, దానికి తోడు కాళేశ్వరంలో లక్షల కోట్లు కూని చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కుటుంబంలో వ్యక్తుల కోసం పనిచేసిన పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? నిరుద్యోగుల పాలిట యమపాశంగా మారి, ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ ఇవన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం, కనీసం రుణమాఫీ చేయనటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా గత బిఆర్ఎస్ పాలన సాగలేదా అది చూసి చలించిన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే అది చూసి ఓర్చుకోలేని కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం కోసం బిజెపితో కూమాక్కై చేయరని ప్రయత్నాలు చేస్తున్న మాట నిజం కాదా కనీసం ప్రతిపక్ష నాయకుని హోదాలో అసెంబ్లీలో అడుగుపెట్టినటువంటి కేసీఆర్ గారు రేపు ఏ మొహం పెట్టుకుని రజితోచో వేడుకలు మాట్లాడతారు ప్రజలకు చెప్పాలి.. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొని అసెంబ్లీకి పంపిస్తే కనీసం అసెంబ్లీ గేటు కూడా దాటనటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రేపు ఏం మాట్లాడుతారు ప్రజలకు తెలియజేయాలి. కాబట్టి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కూడా టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలో ధైర్యంగా నిలదీయాల్సి నటువంటి అవకాశం వచ్చింది దానికి తోడు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఏం చేసిందోశ్వేతపత్రంవిడుదల చేయాలన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండలంలో ని శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి కార్మికుని పేరును ఆన్లైన్లో నమోదు చేయకుండా, తాత్కాలికంగా నియమించుకున్న కార్మికుడి పేరును ఆన్లైన్లో నమోదు చేయడం వెనుక అనుమానాలు రేకేత్తి స్తున్నాయని, ఇట్టి విషయంపై గత అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికుడి పేరును నమోదు చేయకుండా, ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి, నిబంధనలు ఉల్లంఘించిందని, దీనిపై కార్మికుడికి న్యాయం చేయాలని, శనివారం రోజున ఇల్లంతకుంట ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు. దీనిపై వెంటనే అధికారులు విచారణ చేసి కార్మికునికి న్యాయం చేయనట్లయితే జిల్లా కలెక్టర్‌కి, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు శంకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయత్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య, కార్మికుడు పర్లపెల్లి మల్లేష్ లు పాల్గొన్నారు.

## కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి



**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** ఇటీవల కాశ్మీర్లోని పహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడులలో మరణించిన వారికి హుజురాబాద్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరాణా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ దాడులకు పాల్పడి మారణ హోమం సృష్టించిన ఉగ్రవాదులను భారత ప్రభుత్వం ఏరివేయాలన్నారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు కూడా భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిని కూడా కఠినంగా శిక్షించాలన్నారు. ఇప్పటికే భారత ప్రధాని నరేంద్ర మోడీ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంతో పాటు భారతదేశంలో ఉన్న పాకిస్తానీలను తిరిగి వారి దేశానికి పంపించేలా ఆదేశాలు ఇవ్వడం హర్షనియమన్నారు. ప్రస్తుత తరుణంలో భారతదేశంలోని ప్రజలంతా ఏకతాటిపై ఉండి ఉగ్రవాదుల అణిచివేతకు సహకరించాలని అన్నారు. అనంతరం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు షీలా రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ యాంసాని శశిధర్ ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ ప్రభాకర్ సాగర్ శ్రావణ్ విజయ్ బొల్లి శ్రీను వేణు గర్రెపల్లి శ్రీను ఎస్ రవీందర్ కాచం ప్రభాకర్ శ్రీకాంత్ తదితర వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 20 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



**ఆళ్లపల్లి ఏప్రిల్ 26 నినాదం న్యూస్ :** రేషన్ బియ్యం చౌక దుకాణం వద్ద పోయడమే ఆలస్యం... అక్రమ తరలింపుకు పూనుకుంటూ దంధాను కొనసాగించడం.. ప్రభుత్వం నుండి పేదవాడికి వచ్చే రేషన్ బియ్యంను కొనుగోలు దారుడు నొక్కేయడం. వివరాల్లోకి వెళితే.. ఆళ్లపల్లి మండల పరిధిలోని సంధిబంధం గ్రామంలో కాటాపురం గ్రామానికి చెందిన యాకుబ్, మస్తాన్ అనే వ్యక్తి గ్రామాలలో ఊరు ఊరు తిరిగి పిడిఎస్ రైస్ ను కొనుగోలు చేసి ఓ ఇంటి వద్ద 20 క్వింటాల రేషన్ బియ్యం నిల్వ ఉంచి కొనుగోలుదారుడు పక్కదారి తరలించేందుకు సిద్ధంగా ఉండగా స్థానిక ఎస్సై సోమేశ్వర్ అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.

# బాదంపప్పు ఈ మోతాదు మించితే సమస్యలే

.బాదంపప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలతో నిండిన ఆహారం. ఇవి ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలకు మంచి సోర్స్.రోజూ బాదంపప్పు తినడం ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుంది, చాలా మంది రాత్రంతా నీటిలో నానబెట్టిన బాదంపప్పును ఉదయం తినడం ఆరోగ్యమని నమ్ముతారు. అయితే, బాదంపప్పు ఆరోగ్యకరమైనవి అయినప్పటికీ, వాటిని అతిగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. బాదంపప్పు అతిగా తినడం వల్ల కలిగే 8 దుష్ప్రభావాలను గురించి తెలుసుకోండి.

**బాదంపప్పు అతిగా తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు**

**1. బరువు పెరగడం**బాదంపప్పు కేలరీలు ఆరోగ్యకరమైన కొవ్వులలో అధికంగా ఉంటాయి. ఒక ఔన్సు (సుమారు 23 బాదంపప్పు)లో 163 కేలరీలు మరియు 14 గ్రాముల కొవ్వు ఉంటాయి. రోజూ అధిక మొత్తంలో బాదంపప్పు తినడం, ముఖ్యంగా వ్యాయామం చేయని వారిలో, బరువు పెరగడానికి దారితీస్తుంది. పిల్లల విషయంలో, అతిగా కేలరీలు తీసుకోవడం ఊబకాయం లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. తల్లిదండ్రులు పిల్లల ఆహారంలో బాదంపప్పు మొత్తాన్ని నియంత్రించడం ముఖ్యం.

**2. జీర్ణ సమస్యలు**
.బాదంపప్పులో అధిక ఫైబర్ ఉంటుంది, ఇది సాధారణంగా జీర్ణక్రియకు మంచిది. అయితే, అతిగా తినడం వల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం, గ్యాస్, లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తవచ్చు. పిల్లల జీర్ణ వ్యవస్థ సున్నితంగా ఉంటుంది, కాబట్టి అధిక ఫైబర్ వారికి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ సమస్యలను నివారించడానికి తగినంత నీరు తాగడం బాదంపప్పు మొత్తాన్ని పరిమితం చేయడం అవసరం.

**3. విటమిన్ ఇ అతిమోతాదు**
.బాదంపప్పు విటమిన్ ఇ కి అద్భుతమైన మూలం, ఒక ఔన్సులో 7.4 మి.గ్రా. విటమిన్ ఇ ఉంటుంది, ఇది రోజువారీ అవసరంలో సగం. అయితే, అతిగా తినడం,



ముఖ్యంగా విటమిన్ ఇ సప్లిమెంట్లు తీసుకునే వారిలో, విటమిన్ ఇ అతిమోతాదుకు దారితీస్తుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని అడ్డుకోవచ్చు, రక్తస్రావం (హెమరేజ్) ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు ఈ ప్రమాదం తక్కువ అయినప్పటికీ, ఇతర విటమిన్ ఇ సమృద్ధ ఆహారాలతో (గుడ్లు, ధాన్యాలు, ఆకుకూరలు) కలిపి అతిగా తినడం నివారించాలి.

**4. మాంగనీస్ అతిమోతాదు**
.100 గ్రాముల బాదంపప్పులో 2.3 మి.గ్రా. మాంగనీస్ ఉంటుంది, ఇది రోజువారీ అవసరం (1.3-2.3 మి.గ్రా.) గరిష్ఠ పరిమితి. అతిగా తినడం, ముఖ్యంగా మాంగనీస్ సమృద్ధ ఆహారాలు (ధాన్యాలు, ఆకుకూరలు, టీ) తీసుకునే వారిలో, మందులతో సంకర్షణకు దారితీస్తుంది. ఇది యాంటీసైకోటిక్ డ్రగ్స్, యాంటాసిడ్స్, రక్తపోటు మందులు, లేదా యాంటీబయాటిక్స్‌తో సమస్యలను కలిగిస్తుంది. పిల్లలకు ఈ సమస్య అరుదైనప్పటికీ, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.

**5. కిడ్నీ స్టోన్స్ ప్రమాదం**
.బాదంపప్పులో ఆక్సలేట్స్ అధికంగా ఉంటాయి, ఇవి కిడ్నీలలో కాల్షియంతో కలిసి కిడ్నీ స్టోన్స్ ఏర్పడటానికి దారితీస్తాయి. 100 గ్రాముల బాదంపప్పులో 470 మి.గ్రా. ఆక్సలేట్స్ ఉంటాయి, ఇవి శరీరంలో సులభంగా శోషించబడతాయి. కిడ్నీ స్టోన్స్ చరిత్ర ఉన్న పిల్లలు లేదా ఇతర ఆక్సలేట్ సమృద్ధ ఆహారాలు తీసుకునే వారు బాదంపప్పు తీసుకోవడంలో జాగ్రత్త వహించాలి.

**6. అలెర్జీలు**
.కొంతమంది పిల్లలకు బాదంపప్పు లేదా ఇతర గింజలకు అలెర్జీ ఉండవచ్చు. అతిగా తినడం వల్ల నోటి చుట్టూ దురద, గొంతు గరగర, నాలుక లేదా పెదవుల వాపు, లేదా తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది (అనాఫిలాక్సిస్) వంటి అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. తల్లిదండ్రులు పిల్లలకు బాదంపప్పు కొత్తగా ఇస్తున్నప్పుడు చిన్న మొత్తంతో ప్రారంభించి, ఏవైనా అలెర్జీ లక్షణాలను గమనించాలి.


**7. ఫైటిక్ యాసిడ్ వల్ల పోషకాల శోషణ తగ్గడం**
.బాదంపప్పులో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం, ఐరన్, మరియు జింక్ వంటి ఖనిజాల శోషణను అడ్డుకుంటుంది. అతిగా తినడం వల్ల ఈ పోషకాల లోపం ఏర్పడవచ్చు, ఇది పిల్లల పెరుగుదల మరియు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. రాత్రంతా బాదంపప్పును నానబెట్టడం ఫైటిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తుంది, కాబట్టి ఈ పద్ధతిని అనుసరించడం మంచిది.

**8. సైడ్ ఎఫెక్ట్స్**
.బిట్టర్ బాదంపప్పు లో అమిగ్డాలిన్ అనే విషపూరిత రసాయనం ఉంటుంది, ఇది శరీరంలో హైడ్రోసియానిక్ యాసిడ్ గా మారి తీవ్రమైన శ్వాస సమస్యలు లేదా మరణానికి కూడా దారితీస్తుంది. సాధారణంగా తినే స్వీట్ బాదంపప్పు సురక్షితమైనవి, కానీ తల్లిదండ్రులు పిల్లలకు బాదంపప్పు ఇచ్చేటప్పుడు వాటి రకాన్ని తనిఖీ చేయాలి.

**పిల్లలకు సిఫార్సు చేయబడిన మోతాదు**
.నిపుణుల ప్రకారం.. పిల్లలు రోజుకు 5-6 బాదంపప్పు (సుమారు 25 గ్రాములు) తినడం మంచిదని చెప్పారు. తీవ్రమైన వ్యాయామం చేసే పిల్లలు 8-10 బాదంపప్పు తీసుకోవచ్చు. వయస్సు ఆధారంగా ఈ మోతాదు ఇవ్వాలి:

.1-3 సంవత్సరాలు (టాడ్లర్స్): రోజుకు 3-4 బాదంపప్పు.

4-8 సంవత్సరాలు: రోజుకు 5-8 బాదంపప్పు.
9-18 సంవత్సరాలు: రోజుకు 8-10 బాదంపప్పు.
ఈ మోతాదులు సాధారణ మార్గదర్శకాలు మాత్రమే.




### ఉదయాన్నే ఇది తాగితే
# మధుమేహం పరార్



యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి.అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్ అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి.ఆపిల్ సైడర్ వెనిగం ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు.యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట.యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.



# స్థూలకాయత్వం తగ్గాలంటే...



ఉరుకులు పరుగుల జీవితం.. పనిఒత్తిడి.. పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం.. ఇవన్నీ శరీరాన్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా..ఊబకాయం సమస్య చాలా మందిని వెంటాడుతోంది.. అయితే.. అన్ని సమస్యలకు ఊబకాయం (అధికంగా బరువు పెరగడం) కారణమంని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు.. బరువు తగ్గడం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు అయితే.. బరువు పెరగడం అనేది కొత్త సమస్య కాదు.. కానీ కరోనా వైరస్ మహమ్మారి.. ఇంటి నుండి పని చేయడం.. శారీరక శ్రమ తగ్గడం, వీధుల్లో దొరికే ఆహారం తినడం.. పని ఒత్తిడి పలు కారణాల వల్ల ఈ సమస్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఊబకాయానికి గురవుతున్నారు. బరువును తగ్గించే 15 ఆహారాలు ఏమిటో తెలుసుకుందాం..

**వేగంగా బరువు తగ్గడానికి 15 మార్గాలు..**

- బరువు తగ్గడానికి డైటింగ్ ఒక్కటే సరిపోదు, సమతుల్య ఆహారం పాటించడం ముఖ్యం.
- మీ ఆహారంలో ప్రోటీన్ అధికంగా ఉండే వాటిని చేర్చుకోండి.
- భారతదేశంలో నూనె పదార్థాలు తినే ధోరణి ఎక్కువగా ఉంది.. కానీ ఈ అలవాటును నియంత్రించుకోవడం చాలా ముఖ్యం.
- నూనె పదార్థాలకు బదులుగా ఉడికించి, కాల్చిన ఆహారాన్ని తినండి.
- మద్యం మీ ఆరోగ్యానికి హానికరం, దానికి ఎప్పటికీ దూరంగా ఉండండి.
- కూల్ డ్రింక్స్ తాగడం, ఐస్ క్రీం తినడం అనే అలవాటును మానేయండి.
- చక్కెర లేదా తీపి పదార్థాలు ఊబకాయాన్ని పెంచుతాయి.. వాటికి దూరంగా ఉండండి.

# మార్కెట్

## పోస్ట్ ఆఫీస్‌లో ఈ ప్రత్యేక అకౌంట్ గురించి మీకు తెలుసా?




రిస్క్ లేకుండా చిన్న పొదుపులను డిపాజిట్ చేయడా నికి, హామీ ఇచ్చే ఆదాయం కోసం పోస్ట్ ఆఫీస్‌లలో పొదుపు పథకాలు ఎన్నో ఉన్నాయి. బ్యాంకుల మాదిరి గానే పోస్టాఫీసులో కూడా పొదుపు ఖాతాను తెరవవచ్చు. సమీపంలోని ఏదైనా పోస్టాఫీసులో ఈ ఖాతాను తెరవడా నికి సౌకర్యం ఉంది. ఖాతాదారుడు పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతాపై 4 శాతం వార్షిక వడ్డీని పొందుతున్నారు. ఈ ఖాతాను ఒంటరిగా లేదా సంయుక్తంగా తెరవవచ్చు.
రూ.500తో ఖాతా తెరవవచ్చు: పోస్టాఫీసు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. కనీసం రూ.500తో పొదుపు ఖాతాను తెరవవచ్చు. ఖాతా తెరిచేటప్పుడు నామినేషన్ వేయడం అవసరం. ఈ ఖాతాలో గరిష్ట డిపాజిట్ పరిమితి లేదు. ఈ ఖాతాపై వడ్డీని ప్రతి నెల 10వ తేదీ వరకు, నెల చివరి తేదీ వరకు ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. వడ్డీ రేటు ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో చెల్లింపు ఉం టుంది. వడ్డీ రేట్లను ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది. మీరు ఖాతాను మూసివేస్తే మీరు ఖాతాను మూసివేస్తున్న మునుపటి నెలలో మీ ఖాతాలోని బ్యాలెన్స్‌పై వడ్డీ చెల్లింపును పొందుతారు. ఆదాయపు పన్ను చట్టం 80 ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాపై రూ. 10,000 వరకు వడ్డీ పన్ను రహితంగా ఉంటుంది.

**మీరు రూ.50 విత్‌డ్రా చేసుకోవచ్చు:**
పోస్టాఫీసు పొదుపు ఖాతాలో కనీసం రూ. 500 జమ చేయవచ్చు. ఈ ఖాతా రూ. 10 గుణిజాలలో ఉండాలి. ఈ ఖాతా ప్రత్యేకత ఏమిటంటే మీరు దీని నుండి కనీసం రూ. 50 విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, మీ ఖాతాలో రూ. 500 కంటే తక్కువ ఉంటే మీరు విత్‌డ్రా చేసుకోలేరని గుర్తుంచుకోండి. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఖాతా కనీస బ్యాలెన్స్ రూ.500 కాకపోతే ఖాతా నిర్వహణ రుసుముగా ఖాతా నుండి రూ. 50 తీసివేయ బడుతుంది. అదే సమయంలో ఖాతా బ్యాలెన్స్ సున్నా అయితే ఖాతా స్వయంచాలకంగా క్లోజ్ అవుతుందని గుర్తించుకోండి.

**సేవింగ్స్ ఖాతా సౌకర్యాలు:**
చెక్ బుక్, కార్డ్, ఇ-బ్యాంకింగ్/మొబైల్ బ్యాంకింగ్, ఆధార్ సీడింగ్, అటల్ పెన్షన్ యోజన,ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఈ సౌకర్యాలను పొందడానికి మీరు ఫారమ్‌ను పూరించి మీ శాఖలో సమర్పించాలి.


### ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే
# చేతికి కోటి రూపాయలు.. అద్భుతమైన స్కీమ్స్!

మధ్యతరగతి యువత తమ కుటుంబ భారాలన్నింటినీ వదిలించుకుని స్థిరపడటానికి కనీసం 30 సంవత్సరాలు పడుతుంది. అప్పుడే మీరు పొదుపు, పెట్టుబడుల ద్వారా భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవచ్చు.కానీ ఆ వయసులో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే భవిష్యత్తులో తాము కోరుకున్న మొత్తాన్ని పొందగలమా లేదా అని చాలా మంది అయోమయంలో ఉంటారు. ఒక వ్యక్తి ముప్పై సంవత్సరాల వయసులో పెట్టుబడి పెట్టడం ప్రారంభించినా, అతను రూ.1 కోటి కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. కానీ దానికి సరైన ప్రణాళిక, ఓపిక అవసరం అవసమని గుర్తించుకోవాలి. చాలామంది ఆర్థిక స్వేచ్ఛ, సురక్షితమైన భవిష్యత్తును కోరుకుంటారు. కానీ దాన్ని సాధించడానికి, మన జీవితంలో సరైన దశలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఇందులో ఒకరు నెలకు రూ.1000 ఎలా సంపాదించవచ్చో



చూద్దాం. ఆలస్యంగా పెట్టుబడి పెట్టడం ప్రారంభించినా భవిష్యత్తులో 1 కోటి రూపాయలు సంపాదించవచ్చు.
అది ఎలా సాధ్యం?
మీరు నెలకు రూ.10,000 పెట్టుబడి పెట్టారని అనుకుందాం. అతను 21 సంవత్సరాలు నిరంతరం పెట్టుబడి పెట్టాలి. వారికి వార్షిక ఆదాయం 12 శాతం. దీని తరువాత 21 సంవత్సరాల ముగింపులో రూ.1 కోటి కంటే ఎక్కువ సంపాదించవచ్చు. 30 సంవత్సరాల వయస్సులో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం చాలా ఆలస్యమనే చెప్పాలి. ఇంకా ముందు నుంచి ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ చేసుకుంటే మంచి బెనిఫిట్స్ పొందవచ్చు. నెలకు 10,000 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే 21 సంవత్సరాలలో లక్ష్యాన్ని సాధించవచ్చు. అందుకే ఆలస్యం చేయకుండా వెంటనే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను ప్రారంభించడం మంచిది.
ఉత్తమ పెట్టుబడి అవకాశాన్ని అందించే ప్రాజెక్టులు:
మీరు వడ్డీ రేట్లను తనిఖీ చేసి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీమ్ వంటి ఏవైనా పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. మొదట మీరు మీ పెట్టుబడి వయస్సు ఆధారంగా సరిగ్గా ప్లాన్ చేసుకోవాలి. ఎవరైనా 30 సంవత్సరాల వయస్సులో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే అది సరైన వయస్సుగా పరిగణిస్తారు. మనం వయసు పెరిగే కొద్దీ నెలకు చెల్లించాల్సిన మొత్తం కూడా పెరుగుతుంది. ఉదాహరణకు ఎవరైనా 35 సంవత్సరాల వయస్సులో ఆలస్యంగా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే కోటి రూపాయల లక్ష్యాన్ని చేరుకోవాలంటే వారు రూ.18,000 వరకు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. వీలైనంత త్వరగా పెట్టుబడి ప్రారంభించడం ముఖ్యం.

## ముఖేష్ అంబానీ చిన్న కొడుకు అనంత అంబానీకి కీలక బాధ్యతలు



రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ 2022 లోనే కంపెనీలోని వివిధ వ్యాపారాల బాధ్యతను తన ముగ్గురు పిల్లలకు విభజించారు. కుమార్తె ఇషా అంబానీకి రిటైల్ బాధ్యత, పెద్ద కుమారుడు ఆకాష్ అంబానీకి టెలికాం బాధ్యత, చిన్న కుమారుడు అనంత్ అంబానీకి ఇంధన రంగ బాధ్యత అప్పగించారు. కానీ ఇటీవల ముఖేష్ అంబానీ తన చిన్న కొడుకుకు కొత్త బాధ్యతను అప్పగించారు.

**అనంత అంబానీకి కొత్త బాధ్యత:**
ఇప్పుడు ఆ కంపెనీ మరో పెద్ద అడుగు వేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ల బోర్డు మే 1, 2025 నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనంత్ అంబానీని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించడానికి ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ఆయన కంపెనీతో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అనుబంధంగా ఉన్నారు. అనంత్ అంబానీ మార్చి 2020 నుండి జియో ప్లాట్‌ఫామ్ లిమిటెడ్ బోర్డులో ఉన్నారు. మే 2022 నుండి ఆయన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ బోర్డుకు కూడా తోడ్పడటం ప్రారంభించారు. దీనితో పాటు అతను జూన్ 2021 నుండి రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమిటెడ్, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ లిమిటెడ్ బోర్డులో కూడా ఉన్నాడు. సెప్టెంబర్ 2022 నుండి అతను గ్రూప్ దాతృత్వ విభాగమైన రిలయన్స్ ఫౌండేషన్ బోర్డులో కూడా ఉన్నాడు. బ్రౌన్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడైన అనంత్, కంపెనీలోని అనేక కీలక రంగాలలో నాయకత్వ అనుభవాన్ని పొందాడు.ఈ నిర్ణయం అంబానీ కుటుంబం వారసత్వ ప్రణాళికలో భాగం.

## పెట్టుబడిదారులకు అలెర్ట్

పెట్టుబడి అంటేనే మంచి రాబడి కోసం అందరూ చూస్తూ ఉంటారు. అయితే రాబడి కావాలంటే మంచి పెట్టుబడి పథకం ఎంచుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఇటీవల కాలంలో చాలా మంది నెలవారీ ఎస్ఐపీల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు.అయితే కొంత మంది వార్షికంగా ఒకేసారి పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే ఎస్ఐపీలు, ఏకమొత్తం పెట్టుబడులు రెండూ విలువైన పెట్టుబడి ఎంపికగా ఉంటాయని నిపునులు చెబుతున్నారు. నెలవారీ ఎస్ఐపీలు దీర్ఘకాలిక క్రమశిక్షణను పెంపొందించడానికి అనువైనవిగా ఉంటాయి. ఈ స్కీమ్ ముందుగా ఆదా చేసి తరువాత ఖర్చు చేయడం అనే అలవాటును పెంపొందిస్తాయి. ఇది విజయవంతమైన పెట్టుబడికి మూలస్తంభాల్లో ఒకటిగా ఉంటుంది. అస్థిర మార్కెట్లు వాస్తవానికి ఎస్ఐపీలకు అనుకూలంగా పనిచేస్తాయి. ఎందుకంటే రూపాయి ఖర్చు సగటు ధరలు తగ్గినప్పుడు మీరు యూనిట్లను సేకరించడానికి అనుమతిస్తుంది. చాలా మంది వ్యక్తులకు ముఖ్యంగా స్థిర నెలవారీ ఆదాయాలు ఉన్నవారికి ఎస్ఐపీలను ప్రారంభించడం పాటు వాటి నిర్వహణ కూడా సులభంగా ఉంటుంది. వాస్తవానికి సమయం, స్థిరత్వం కలయిక సమ్మేళనానికి దాని పూర్తి శక్తిని ఇస్తుంది.ఎస్ఐపీలు పరిమితులు లేనివి కావు. బలమైన బుల్ మార్కెట్‌లో ముందస్తు పెట్టుబడితో పోలిస్తే ఎస్ఐపీలు దశలవారీ స్వభావం పెరుగుదలను తగ్గించవచ్చు. మీరు ఆదాయ వృద్ధికి అనుగుణంగా మీ ఎస్ఐపీలను కాలానుగుణంగా పెంచకపోతే మీ కార్పస్ పెరుగుతున్న ఆర్థిక లక్ష్యాలను చేరుకోకపోవచ్చు. మరోవైపు వార్షిక ఏకమొత్త పెట్టుబడులు వేరే రకమైన ప్రయోజనాన్ని అందిస్తాయి. ముఖ్యంగా మార్కెట్ పతనాల సమయంలో ముందస్తుగా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం వల్ల రాబడి గణనీయంగా పెరుగుతుంది.

# ప్రయాణ బీమా అంటే ఏమిటి? బెనిఫిట్స్ ఏంటి?

పాఠశాలలకు సెలవులు వచ్చేశాయి. పిల్లలకు వేసవి సెలవులు వచ్చినప్పుడు ఎక్కడికైనా టూర్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. చాలా మంది ఇప్పుడు తమ కుటుంబాలతో కలిసి ట్రిప్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటున్నారు.కానీ ట్రిప్‌కు వెళ్లే ముందు మీరు ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలి. చాలా మందికి ప్రయాణ బీమా ప్రాముఖ్యత తెలియదు. కానీ ఎక్కడికైనా వెళ్లే ముందు ప్రయాణ బీమా తీసుకోవడం చాలా ముఖ్యం.

**ప్రయాణ బీమా అంటే ఏమిటి?**
ప్రయాణ బీమా తీసుకోవడం ద్వారా మీ పర్యటనలో జరిగిన నష్టాలను మీరు భర్తీ చేసుకోవచ్చు. ప్రయాణ బీమా తీసుకోవడం వల్ల మీ ప్రయాణం సురక్షితంగా ఉంటుంది. ప్రయాణ సమయంలో లగేజీ దొంగతనం, లగేజీ పోగొట్టుకోవడం లేదా వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు వంటి ఏదైనా రకమైన నష్టం. ఇవన్నీ ప్రయాణ బీమా పరిధిలోకి వస్తాయి. ప్రయాణ బీమాలో అనేక రకాలు ఉన్నాయి. మీ అవసరాలకు అనుగుణంగా ప్రయాణించే ముందు మీరు




ప్రయాణ బీమాను కొనుగోలు చేయవచ్చు.

**ప్రయాణ బీమాలో ప్రీమియం**
ప్రయాణ బీమా కోసం మీరు ఎంత ప్రీమియం చెల్లించాలి? ఇది పూర్తిగా మీ ట్రిప్, మీరు కలిగి ఉన్న బీమా రకాన్ని బట్టి ఉంటుంది. మీ ప్రయాణం ఎంతసేపు ఉంటుంది. ఎంత మంది ప్రయాణిస్తున్నారు. ఇవన్నీ ప్రయాణ బీమా ప్రీమియంను నిర్ణయిస్తాయి.

**ఈ నష్టం ప్రయాణ బీమా కింద కవర్ అవుతుంది**
ప్రయాణ బీమా కింద మీరు ఎంత నష్టాన్ని చవిచూశారు? ఇది ఒక ప్రయాణ బీమా నుండి మరొక ప్రయాణ బీమాకు మారుతుంది. ప్రయాణ బీమాను కొనుగోలు చేసే ముందు కవర్ చేయబడిన ప్రతిదాని గురించి మీకు మంచి అవగాహన ఉండాలి. ప్రయాణ బీమా ప్రధానంగా సామాను దొంగతనం, పోగొట్టుకున్న సామాను, గాయం లేదా వైద్య అత్యవసర పరిస్థితులను కవర్ చేస్తుంది. బీమా క్లెయిమ్ ఎలా చేయాలి? మీకు దీని గురించి తెలియకపోతే, మరింత తెలుసుకోండి.

**బీమా క్లెయిమ్ ఎలా చేయాలి?**
మీ కారు ప్రమాదానికి గురైతే ముందుగా మీ బీమా కంపెనీకి తెలియజేయండి. మీరు ఈ పనిని ఆన్‌లైన్ పోర్టల్‌లు, యాప్‌లు లేదా కాల్‌ల ద్వారా కూడా చేయవచ్చు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను బీమా ఏజెంట్‌కు అందించండి. దీనిలో ప్రమాదం గురించి ప్రతి చిన్న వివరాలు, ఎప్పుడు, ఎక్కడ, ప్రతిదీ ఎలా జరిగిందో మీరు కనుగొంటారు. ప్రమాదంలో మూడవ వ్యక్తి ప్రమేయం ఉంటే తప్పకుండా దాఖలు చేయండి. దాని కాపీని మీ బీమా కంపెనీకి ఇవ్వండి. దీని తరువాత కంపెనీ ఏజెంట్ సర్వే చేయడానికి వస్తాడు. దీనిలో అతను మీ కారును పూర్తిగా పరిశీలిస్తాడు. మీ వాహనానికి అవసరమైన అన్ని పత్రాలను కూడా అందించండి. ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే మీరు బీమా తీసుకునే ముందు కొంత అవగాహన ఉండాలి. పూర్తి వివరాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

# ఉగ్రదాడిని ఖండిస్తూ ఆర్య వైశ్యుల బైకు ర్యాలీ

## -పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నలమచు ప్రభాకర్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 26 (నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంవద్ద ఉగ్రవాదుల దా డుల్లో మరణించిన భారతీయ పర్యాటకులు, హిం దువుల ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం సు ల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్యులు,యూత్ ఆర్యవై శ్య సంఘం ,వాసవి క్లబ్ , వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా రెండు నిమిషాలు మౌ నం పాటించి నివాళులర్పించారు. అమాయక ప్ర జలపై జరిగిన ఉగ్రదాడిని ఆర్యవైశ్యులందరూ తీ వ్రంగా ఖండించారు, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు,. ద్విచక్ర వాహనాలతో పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్ కు వ్యతిరేకం గా నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడు లు బాధాకరం అన్నారు, ఈ ఉగ్రవాదుల దాడుల సంఘటన సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయ ని ఆవేదన వ్యక్తం చేశారు.మత విద్వేషాలను రె చ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శి క్షించాలని డిమాండ్ చేశారు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ మాట్లా డుతూ శాంతియుత వాతావరణం నెలకొల్పడాని కి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి , ప్రధాన కార్యదర్శి తోడు పునూరి రాజేంద్రప్రసాద్ , కోశాధికారి కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్ , పల్ల కిషన్, అల్లంకి నందన్న , మా ర్కెట్ కమిటీ డైరెక్టర్లు కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల శ్రీనివాస్ (వాసు), నాయకులు పల్ల అనిల్ , పల్ల సురేష్ , అల్లెంకి హరీష్ , నాగమల్ల ప్రశాంత్, పు ల్లూరి రమేష్ , సిరిపురం రమేష్ , పల్ల అశోక్ , తా టిపల్లి భూపతి, బాదం కృష్ణ , అల్లంకి హరిప్ర సాద్ , కొమురవెల్లి శ్రీనివాస్, పల్ల సంతోష్, చకిలం వెంక న్న , అల్లెంకి సురేష్ , కాసం సత్యనారాయణ, హ రీష్ , ప్రభాకర్, రమేష్ భాస్కర్, సముద్రాల ప్రశాం త్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క బ్రిడ్జి కట్టని తండ్రి కొడుకులు

- పీవీ బ్రిడ్జికి రిపేరు చేయించలేని దుస్థితి ఎమ్మెల్యేది
- అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి రిపేర్లు పూర్తి చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
40ఏండ్లు నియోజకవర్గాన్ని పరిపాలన చేసిన తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి నిర్మాణం చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఆనాడు స్వర్గీయ పీవీ నర్సింహరావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వంతెన నిర్మించారని అన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన తండ్రి కొడుకులు ఒక్క వంతెనను తీసుకురాలేదన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా రెండు బ్రిడ్జిలుమంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. తాను అనేక మార్లు తండ్రి కొడుకుల పాలనలో ఒక్క బ్రిడ్జి కట్టలేదంటే పేరుకోసం తన సామాజికవర్గానికి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ కోసం రూ.300కోట్లతో అవసరం లేనిచోట బ్రిడ్జిని తీసుకువచ్చారని అన్నారు. ఆ రూ.300కోట్ల నిధులతో మంథని మండలం ఆరెంద మానేరు లేకపోతే అడవిసోమన్‌పల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి 16నెలలు గడుస్తున్న సోమన్‌పల్లి బ్రిడ్జి దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరమని, కనీసం మరమ్మత్తులు చేయించలేని దుస్థితిలో మంత్రి ఉన్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాలు తీర్చకుండా ఇంత పెద్ద పదవిలో ఉండి ఏ ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**



కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని డిసిసి అధ్యక్షురాలు సురేఖ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలివాడ, ఓవర్ బ్రిడ్జి మరియు నస్పూర్ పట్టణంలోని ఫ్లడ్ కాలనీ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో చలివేంద్రాల కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కౌటాల మండల కేంద్రం సమీపంలోని నీలగిరి ప్లాంటేషన్లో కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. కౌటాల అటవీ సెక్షన్ అధికారి తులసిదాస్ నాయక్ ప్రకారం చుక్కల దుప్పిని కుక్కలు పట్టాయని, స్థానికుల సమా చారం మేరకు దానిని కార్యాలయానికి తీసుకొచ్చి చికిత్స చేస్తుండగా మృతి చెందిందని తెలి పారు. అనంతరం అటవీ కార్యాలయం సమీపంలోని నర్సరీలో ఖననం చేసినట్లు తెలిపారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**




జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు శనివారం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి దాడికి మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.నాయకులు మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్ , రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- పిల్లలు భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి
- మానిఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని ఏప్రిల్ 26( నినాదం న్యూస్):**
అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీకాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్షశిబిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్దమైన కోరికలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జేఎన్టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనామకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలలో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విషయాన్ని గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మానిఫెస్టోలో ఒక్కటి కూడా అమలుచేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానిఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మానిఫెస్టోగా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరుగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సుల్తానాబాద్‌లో

# రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యుత్ పోల్ తరలింపు పనులకు చెల్లింపులు పూర్తి చేయాలి
- అంతర్గత పెండింగ్ మున్సిపల్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలో చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరే ట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సుల్తా నాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో చేప ట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చే యాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రో డ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షా పింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాల న అనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షా పింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభిం చాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్త రణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యు త్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంట నే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచిం చారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణపనులుత్వరగా పూర్తిచేయాలని అన్నారు.పట్టణంలో పారిశుధ్య నిర్వ హణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాల ని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధవహించాలని కలెక్ట ర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన ని ర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లే కుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మా ణాలు జరగ డానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.ఈసమా వేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శా ఖ భావ్సింగ్, మున్సిపల్ కమిషనర్ నిహాజ్,మేనే జర్ అలీముద్దీన్ సంబంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# శస్త్ర చికిత్స విజయవంతం





**పెద్దపల్లి, ఏప్రిల్26(నినాదం న్యూస్):**
జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన స్థితిలో సర్జరీని విజయవంతంగా నిర్వహించినందుకు,వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని,అప్పటి నుండి ఆమె అప్పేండిక్స్ తో బాధ పడుతుండడంతో,శుక్రవారం ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా అప్పేండిక్స్ గా గుర్తించారు. అయితే ఆ మహిళ కండిషన్ సీరియస్ గా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25 న రావడం జరిగిందని తెలిపారు.వెంటనే ఆ మహిళను అడ్మిట్ చేసుకొని,ఏప్రిల్ 26న డా.సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా.అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా.కె.శ్రీధర్, సూపరింటెండెంట్, డా.స్వాతి,డా.భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు,శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఉగ్ర వాదుల దాడిని నిరసిస్తూ సుల్తానాబాద్ బంద్ సంపూర్ణం

- మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర్ఖత్వం
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్



**సుల్తానాబాద్,ఎప్రిల్ 26 (నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకలదాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు చేప ట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపార సంస్థలు,విద్యా సంస్థలు, హెూటల్, షాపిం గ్ సెంటర్ స్వచ్ఛందంగాబందులోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రా ష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ, జ మ్మూ కాశ్మీర్పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీ వ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడిలో గాయప డిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కు ల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించా ల నుకోవడం మూర?త్వంఅన్నారు.పర్యాటకుల ను, ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం పిరికి పందల చర్యగా అభివర్ణించారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కా శ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు.మ తం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవ న్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభు త్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులుతగిన మూల్యం చెల్లించుకోక తప్ప దని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ఎస్ కుమార్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కూకట్ల నాగరాజు, చిటవ్టేణి సదయ్య యపాటు బిజెపి నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

# మేధావులకు అవార్డులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
హైదరాబాద్‌లో దినశరణ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి ఉత్తమ న్యాయవాదులు మరియు మేధావులకు అవార్డులు ప్రదానం చేశారు డా. వివేక్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం న్యాయవాదులు, మేధావులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ సేవా పురస్కారాలను అందుకున్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు ఈ వేడుకలో వివిధ రంగాల ప్రముఖులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దినశరణ్య సంస్థను డా. వివేక్ వెంకటస్వామి ప్రశంసించారు.

# అనుమతులు లేని ఆసుపత్రులను తనిఖీ చేసిన వైద్య అధికారి

**పెద్దపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ లో గల శ్రీ.మమత హాస్పిటల్ యందు తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో అల్ట్రాసోమ్ స్కాన్ మెషిన్,డా.ఆర్.జె. స్వాతి గైనకాలజిస్ట్ చాంబర్లో గుర్తించడం జరిగినది.ఈ ఇస్కానింగ్ మిషన్ కు పి.సి.పి.ఎన్.డి.టి.యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ లేదు.మొదట స్కానింగ్ మిషన్ లేదని ఆసుపత్రి సిబ్బంది బుకాయించారు.చూపించు మనగా బాత్రూములు ఇతరత్రా రూములు చూపించారు చివరికి గైనకాలజీ డాక్టర్ ఛాంబర్ లో స్కానింగ్ మిషన్ గుర్తించడం జరిగినది.స్థానిక ఎమ్మార్వో సిబ్బంది, స్థానిక పోలీస్ శాఖ ద్వారా సంయుక్తంగా పరిశీలించడం జరిగింది.దీన్ని రిజిస్ట్రేషన్ లేకుండా చట్ట విరుద్ధంగా 2023 సంవత్సరం నుండి నడుపుచున్నట్టుగా గుర్తించడం జరిగినది.రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ చేయడం లేదా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం పి.సి.పి.ఎన్. డి.టి.యాక్టును ఉల్లంఘించడం కావున చట్ట ప్రకారం ఈ స్కానింగ్ మిషను సీజ్ చేసి సంబంధిత ఆసుపత్రి పై కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పేర్కొన్నారు.

# మహిళా మృత దేహం గుర్తింపు

## -హత్యగా నిర్ధారించిన పోలీసులు

**మంథని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**



మంథని మండలం మహబూబ్ పల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని మృత దేహం ఆచూకీ పోలీసులు కనుగొన్నారు. శనివారం ఉదయం ఓ మహిళ మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మహిళా శవం ఫోటోలను సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయడంతో ఎట్టకేలకు ఆచూకీ లభించింది. మంచిర్యాల జిల్లా జైపూర్ పెగడ పల్లె గ్రామానికీ మాసు రమాదేవి అనే మహిళ శుక్రవారం ఉదయం శెట్టి పల్లి గ్రామానికి వెళ్లి వస్తా అనీ ఇంట్లో చెప్పి వెళ్లింది. రాత్రి ఐన రమాదేని ఇంటికి రాలేదు. శనివారం రమాదేవి ఫోటోలు సోషల్ మీడియాలో రావడంతో గుర్తించిన ఆమె భర్త సత్యనారాయణ మృత దేహం తన భార్య రమాదేవి అనీ గుర్తించాడు. హత్య కేసు నమోదు మంథని మండలం మహబూబ్ పల్లి గ్రామ శివారులో లభించిన రమాదేవి మృతి హత్య గా పోలీసులు నిర్ధారించారు. లక్కెపూర్ గ్రామానికి చెందిన పండుగు మొగిలి తన భార్య హత్యను చేసి ఉంటాడనే అనుమానం ఉందనీ మృతురాలి భర్త సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రాజు తెలిపారు.

# మంగళవారం పెద్దపల్లి బంద్



**పెద్దపల్లి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో గత మంగళవారం ఉగ్రవాదుల చేతిలో 28 మంది పర్యటకులు ప్రానాలను బలిచేశారు.పాకిస్తాన్ ఉగ్ర వాదుల దాడిని ఖండిస్తు దీనికి నిరసనగా ఈనెల 29 మంగళవారం పూర్తిగా బందు నిర్వహించాలని పెద్దపల్లి ఛాంబర్ అఫ్ కామర్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ వ్యాపర సంఘం నిర్ణయించారు.పెద్దపల్లి ఛాంబర్ అఫ్ కామర్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ వ్యాపార సంఘం అధ్యక్షులు కమాల్ కిశోర్ శరీడా, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్,కార్యదర్శి కే.జయ ప్రకాష్ తదితరులు ఎస్సై కి వినతి పత్రాన్ని అందజేశారు

# రజతోత్సవ సభకు పండువలా తరలిరావాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్ ):**
బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి పిలుపునిచ్చారు. శని వారం శ్రీరాంపూర్ లో ఎల్కతుర్తిలో నిర్వహించే రజతో త్సవ సభ కు పెద్ద ఎత్తున రావాల్సింది గా ప్రజలు వద్దకు వెళ్లి కోరడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ హయాంలోని తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన మాకుల పుణ్యక్షేత్రం





**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మాకుల పుణ్యక్షేత్రాన్ని గిరిజన భక్తులు నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని భావ్ సింగ్ మహారాజ్,మ్యారామ యాడి, వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు..(బండ్లు తిరుగుట) పారువేట దేవుని ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని డీజే చప్పులతో, ఆటపాటలతో ఘనంగా మాకుల జాతరను జరుపుకున్నారు..డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ తో కలిసి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మాకుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు.. అనంతరం జాతరలో తిరుగుతూ కార్యకర్తలతో సందడిగా గడిపారు.. ఎమ్మెల్యే రామచంద్రనాయక్,ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ ను స్వీట్ తినిపించి, నాయకులు కార్యకర్తలతో కలిసి జాతరను పర్యవేక్షించారు.

**అంగరంగ వైభవంగా పారువేట ఉత్సాహంలి ఘనంగా పారువేట ఉత్సవం**

మరిపెడ మున్సిపాలిటీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఎన్నో ఏళ్ల నుండి ప్రసిద్ధి చెందిన కోరిన కోరికలు తీర్చే ఈ స్వామి వారి ఉత్సవాలు నేటితో ముగింపు కార్యక్రమాలు కొనసాగాయి.మాకుల వెంకటేశ్వర స్వామి పారువేట ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ ఉత్సవంలో భాగంగా స్వామి వారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆలయానికి సమీపంలో గల దేవుని పనుకు వద్దకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వరుణదేవుని కరుణకోసం గొర్రె పిల్లకు తొక కోసి విడిచిపెట్టారు.ఆ గొర్రె పిల్ల ఏ దిక్కుకు వెళితే ఆ దిక్కున ఈ ఏడాది అధిక వర్షాలు కురిసి, పంటలు బాగా పండుతాయన్నది నమ్మకమని ఆలయ అర్చకులు చెప్పారు.ఈ ఉత్సవాన్ని వందల సంవత్సరాలనుంచి భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం స్వామి ఉత్సవమూర్తులతో పల్లకీ సేవ నిర్వ హించారు.

ప్రశాంత వాతావ రణంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు కలకోట వేణు గోపాల్, ఆలయ ఈవో వైభవంగా ప్రారం భమైన శ్రీ మాకుల వెంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు శనివారంతో అంగరంగ వైభవంగా పారు వేట ఉత్సవం ఘనంగా ముగిసాయి అని తెలిపారు. ఎట్టకేలకు మారెమ్మ తల్లి దేవాలయం పూర్తి,విగ్రహ ప్రతిష్టలు, మహోత్సవాలు బిక్కుబిక్కు మంటూ ఎట్టకేలకు బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈనెల 9న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పారువేట ఉత్సవ కార్యక్రమం శనివారంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సౌకర్యాలు పోలీస్ శాఖ సిబ్బంది,రెవెన్యూ,కరెంటు డిపార్ట్మెంట్,మున్సిపాలిటీ అధికారులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నామని ఆలయ ఈవో తెలిపారు..పారువేట అట్టహాసంగా ముగింపు పలికిందని నల్లాన్ చక్రవర్తుల జగన్నాథచార్యులు వంశపారపర్య చైర్మన్ తెలిపారు.




# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- శ్రీనిధి అనేది పేద మహిళల పెన్నిధి
- ఇందిరమ్మ ఇండ్లలో అవినీతిని సాహించేది లేదు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 26(నినాదం న్యూస్):** మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మహిళలకు పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.60 లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్,ట్రాలీలను అలాగే 3.75 లక్షల రూపాయలతో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘానికి అందిం చిన ఆటోను,మెప్మా ఆధ్వ ర్యంలో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్కూల్ డ్రెస్ ల మేకింగ్ ను సెంటర్ ను శనివారం స్థానిక నాయకులతో, మహిళలతో కలిసి ప్రారంభిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు చీరలనుమహిళలకు అందించడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు ఉపయోగించడానికి వీ లు లేకుండా ఇచ్చారని విమర్శించారు.మహిళల ను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండల మహిళా సమైక్యకు ఒక బస్సు ఇచ్చేందు కు ప్రభుత్వంమంజూరి ఇచ్చిందన్నారు.ఈ బస్సు ను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎం తో ప్రయోజనం పొందడం జరుగుతుందని తెలిపా రు. మహిళా సంఘాల సభ్యులకు గత ప్రభుత్వం రద్దు చేసిన బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించను న్నట్టు చెప్పారు.త్వరలోనే గట్టేపల్లి నుం డి సుల్తానాబాద్ కు కొత్త పైప్ లైన్,మంచినీటి ట్యాంకులను నిర్మిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియాజ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గా జుల రాజమల్లు పాల్గొన్నారు.

### భూమి ఉన్న ప్రతి రైతుకు

# భూ భద్రత కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్26(నినాదం):** భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రభు త్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహిం చిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష స్థానిక ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొ న్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు,ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు.భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు.భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని,పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డీఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.

## నినాదం సినిమా

### శర్వానంద్‌తో మరోమారు

# అనుపమ జోడీ



టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్.



## అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

**-నటి శృతిహాసన్ మనోగతం**

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.





# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

**థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై**

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ- షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు.

## త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది.

కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీజర్ రిలీజ్‌కు మారుతీ ఎలాన్ చేస్తున్నట్టు-గా సమా చారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741